సార్వత్రికం.. అక్షరానికి శ్రీకారం

వివిధ కారణాల వల్ల మధ్యలో మానేసిన వారికి తిరిగి చదువుకునే అవకాశం కల్పిస్తోంది సార్వత్రిక విద్య. చిన్నప్పుడు చదువుకునే అవకాశం లేకపోవడం, అర్థంతరంగా నిలిపివేసిన వయోజనులకు సార్వత్రిక పాఠశాలల్లో పదో తరగతి, ఇంటర్ చదివే అవకాశం కల్పిస్తోంది. నిత్య జీవితానికి ఉపయోగపడేలా కాలానుగుణంగా విద్యావిషయక, వృత్తివిద్య సంబంధమైన కోర్సులు ప్రవేశపెట్టారు. చదవడం, రాయడం తెలిసి 14 సంవత్సరాలు నిండిన వారికి దూరవిద్య విధానంలో చదువుకునే అవకాశం ఉంది. అభ్యాసకులు తమకు నచ్చిన అయిదు పాఠ్యాంశాలను ఎంచుకుని పదో తరగతి పూర్తి చేసుకోవచ్చు. జిల్లాలో ఏటా వేలాది మంది అభ్యాసకులకు పదో తరగతి, ఇంటర్ విద్య చదువుకునే అవకాశం కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధ్యయన కేంద్రాల్లో ప్రవేశాలకు ప్రకటన వెలువడిన నేపథ్యంలో ఫీజులు, కోర్సుల వివరాలపై కథనం..

● బడికి వెళ్లి చదువుకోలేని వారికి అవకాశం ● దూర విద్యలో పది, ఇంటర్ విద్యాభ్యాసం

న్యూస్‌టుడే, పెద్దశంకరంపేట

విద్య ద్వారా ఉద్యోగ అవకాశాలు, పదోన్నతులు, ఉన్నత చదువులు అవసరమైన వారికి ఈ సార్వత్రిక విద్య ఆశాకిరణంలా మారింది. గత పదేళ్లుగా అమలు చేస్తున్న ఈ దూర విద్యా విధానంపై పలువురు వయోజనులు ఆసక్తి చూపుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని 93 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఈ సార్వత్రిక (ఓపెన్) పాఠశాలలను ప్రభుత్వం కొనసాగిస్తోంది. ప్రభుత్వం 2008-09 విద్యా సంవత్సరంలో సార్వత్రిక విద్యను ప్రవేశపెట్టింది. అప్పట్లో కేవలం పదో తరగతి మాత్రమే అందుబాటులోకి తెచ్చింది. అభ్యాసకుల ఆసక్తి, పెరుగుతున్న ప్రవేశాలకు అనుగుణంగా ఇంటర్ విద్యను సైతం ప్రవేశపెట్టింది. 2010-11 సంవత్సరంలో ఇంటర్ ప్రవేశపెట్టడంతో చాలా మంది ప్రవేశాలు పొందుతూ వస్తున్నారు. కుటుంబ పరిస్థితులు బాగోలేక, చిన్న వయసుల్లో పెళ్లిళ్లు జరగడం


పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు (పాతచిత్రం)


పెద్దశంకరంపేట అధ్యయన కేంద్రానికి హాజరైన అభ్యాసకులు

మూలంగా, ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడం వంటి పలు కారణాలతో ఎంతో మంది చదువులు మధ్యలో ఆపేశారు. ఇలాంటి వారికి ఈ సార్వత్రిక విద్య వరంలా మారింది. వీఆర్ఏలుగా ఉన్న వారు ఇంటర్ పూర్తి చేసి వీఆర్వోలుగా పదోన్నతులు పొందారు. పదోతరగతి పూర్తి చేసి ఆర్టీసీ డ్రైవర్లుగా, మహిళలు అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల్లో చేరడం విశేషం.

అర్హతలు..

పదోతరగతిలో చేరేందుకు 2017 ఆగస్టు నాటికి 14 ఏళ్లు, ఇంటర్‌లో చేరేందుకు 15 ఏళ్లు నిండి ఉండాలి. చేరికలకు గరిష్ఠ పరిమితి మాత్రం లేదు. పదిలో చేరేందుకు చదవడం, రాయడం తెలిసి ఉండాలి. ఇంటర్‌లో చేరడానికి పది ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తుతో పాటు వయసు ధ్రువీకరణపత్రం జత చేయాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల కేటగిరీలకు చెందిన అభ్యాసకులు ఆయా కేటగిరీలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను జతచేయాలి.

వృత్తి విద్యా కోర్సులు

సార్వత్రిక విద్యలో పది, ఇంటర్ పూర్తి చేసిన వారికి ప్రభుత్వం రెగ్యులర్ విద్యతో సమానంగా గుర్తింపును ఇచ్చింది. పదో తరగతిలో బోధన విషయాలను మూడు విభాగాలు చేశారు. గ్రూపు-ఏ లో భాషలు, గ్రూపు-బీలో ప్రధాన పాఠ్యాంశాలు, గ్రూపు-సీలో వృత్తి విద్యా కోర్సులు ఉంటాయి. గ్రూపు ఏ, బీల నుంచి కనీసం రెండు సబ్జెక్టుల చొప్పున మొత్తం ఐదు సబ్జెక్టులు ఎంపిక చేసుకోవాలి. ఇంటర్ గ్రూపు-ఏలో భాషలు, గ్రూపు-బీలో ఆప్షనల్స్, గ్రూపు-సీలో విద్యా కోర్సులు ఉంటాయి. అభ్యాసకులు గ్రూపు-ఏ నుంచి ఆంగ్లంతో పాటు నచ్చిన భాషను ఒక దాన్ని ఎంపిక చేసుకుని గ్రూప్ సీలో తమకు నచ్చిన వృత్తి విద్యా కోర్సును ఎంపిక చేసుకోవచ్చు. సార్వత్రిక విద్య పూర్తయిన వారు రెగ్యులర్ విద్యార్థులతో సమానంగా అన్ని కోర్సులు, ఉన్నత విద్యలు, ఉద్యోగాలు పొందడానికి అర్హులు. రెండేళ్ల కిందట బీ-ఫార్మసీలో సైతం చేరేందుకు అవకాశం కల్పించడం గమనార్హం.

గత ఆరేళ్లలో	పదిలో	ఇంటర్‌లో ప్రవేశాలు
2011-12	3030	2469
2012-13	4353	3776
2013-14	3369	3557
2014-15	4390	3830
2015-16	3958	3843
2016-17	3847	3229

24 తరగతులు హాజరుకావాలి

మొత్తం 93 అధ్యయన కేంద్రాల్లో నిర్వహిస్తున్న సార్వత్రిక పాఠశాలలకు ప్రవేశం పొందిన అభ్యాసకులకు ఉచితంగా పుస్తకాలు అందిస్తారు. వారికి ప్రతి ఆదివారం, రెండో శనివారాలు తరగతులు నిర్వహిస్తారు. సులభ పద్ధతిలో ఇచ్చిన పుస్తకాలను ఇంటి వద్ద చదువుకుని రావాలి. సందేహాలను నివృత్తి చేసుకునేందుకు తరగతులు నిర్వహిస్తారు. అధ్యాపకులు పుస్తకాల్లో అభ్యాసకులకు వచ్చిన సందేహాలను తీరుస్తారు. 40 మంది అభ్యాసకులకు తరగతి తీసుకుంటే ఆ అధ్యాపకుని రూ. 70 చొప్పున చెల్లిస్తారు. కేంద్రంలో 200 వరకు అభ్యాసకులు పరీక్షలు రాసే వారుంటే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసేలా బోర్డు సభ్యులు చర్యలు తీసుకుంటున్నారు. అభ్యాసకులకు తక్కువగా ఉంటే వారిని ఇతర కేంద్రాలకు పరీక్షల కోసం పంపుతూ పరీక్షలు రాయిస్తున్నారు.

ఫీజు వివరాలు

పదోతరగతి జనరల్ కేటగిరీకి సంబంధించి పురుషుల ప్రవేశ రుసుం రూ. 1000కి దరఖాస్తు రుసుం రూ. 100 కలిపి మొత్తం రూ. 1100 చెల్లించాలి. అన్ని కేటగిరీలకు సంబంధించిన మహిళలు ఎస్సీ, ఎస్టీ, బీసీ దివ్యాంగుల కేటగిరీల పురుషులు రూ. 600కు కలిపి మొత్తం రూ. 700 చెల్లించాలి. ఇంటర్ జనరల్ కేటగిరీకి చెందిన వారైతే పురుషులు రూ. 1100కు రూ. 200 కలిపి మొత్తం రూ. 1300, ఇతర కేటగిరీలకు చెందిన వారైతే రూ. 800కు రూ. 200 కలిపి మొత్తం రూ. 1000 చెల్లించాలి. రుసుములను అభ్యాసకులు ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ప్రవేశాల కోసం ఎలాంటి అపరాధ రుసం లేకుండా సెప్టెంబరు 4వ తేది వరకు ఫీజు చెల్లించవచ్చు. సెప్టెంబరు 5 నుంచి 14వ తేది వరకు అపరాధ రుసుముతో ఫీజులు చెల్లించవచ్చు. ఉమ్మడి జిల్లా పరిధిలోని సంగారెడ్డిలో 44, సిద్దిపేటలో 28, మెదక్‌లో 21 సార్వత్రిక అధ్యయన కేంద్రాలు ఉన్నాయి.

రెగ్యులర్ విద్యతో సమానంగా గుర్తింపు

– వెంకటస్వామి, సార్వత్రిక విద్య ఉమ్మడి జిల్లా సమన్వయకర్త



సార్వత్రిక విద్యలో పది, ఇంటర్ పూర్తి చేసుకున్న వారికి రెగ్యులర్ విద్యతో సమానంగా గుర్తింపు ఉంటుంది. పై చదువులు, పదోన్నతులు, ఉద్యోగాలు పొందడానికి చదువు మధ్యలో ఆపేసిన వారికి ఈ విద్య ఎంతో ఉపయోగకరం. చదువుకునే ఆసక్తి ఉన్న వయోజనులు సార్వత్రిక కేంద్రాల్లో చేరి సద్వినియోగం చేసుకోవాలి.

7 కిలోల భారీ కణతి తొలగింపు


కణతిని చూపుతున్న వైద్యుడు భాస్కర్

సిద్దిపేట, న్యూస్‌టుడే: సిద్దిపేటలోని లోహిత్ సాయి ఆసుపత్రిలో తొగుట మండలం జప్తిలింగారెడ్డిపల్లికి చెందిన ఓ మహిళ(50) కడుపు నుంచి భారీ అండాశయ కణతి తొలగించారు. ఈ మహిళ కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి రాగా... వైద్యపరీక్షలు పూర్తి చేశాక వైద్యుడు భాస్కర్ నేతృత్వంలోని బృందం శనివారం రాత్రి శస్త్రచికిత్స జరిపారు. దాదాపు 7 కిలోల పరిమాణం కల్గిన కణతిని తొలగించారు. మహిళ ఆసుపత్రిలో కోలుకుంటోంది. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ... సాధారణంగా 3-5 కిలోల కణతి ఏర్పడుతుందన్నారు. ఏడు కిలోలు అసాధారణం అన్నారు. పదే పదే కడుపు నొప్పి వస్తే, వెంటనే వైద్య పరీక్షలు చేయించుకుంటే మంచిదని మహిళలకు సూచించారు.

అక్షరాస్యత పరీక్షల పరిశీలన

తునికి, రాజిపేట, కౌడిపల్లి: కౌడిపల్లి మండలంలో సాక్షరభారత్ కార్యక్రమం ద్వారా ఆదివారం ప్రాథమిక అక్షరాస్యత పరీక్షలను నిర్వహించారు. మండల పరిధిలోని తునికి, రాజిపేట గ్రామాల్లో జరుగుతున్న పరీక్షను వయోజన విద్య రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి, జిల్లా సహాయ ప్రాజెక్టు అధికారులు గోవింద్‌రావు, ఉమ పరిశీలించారు. అభ్యాసకులతో మాట్లాడారు. సాక్షరభారత్ మండల సమన్వయకర్త శంకర్ ఆయా గ్రామాల వీసీవోలు ఉన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో 10 మంది చొప్పున పరీక్ష రాయాల్సి ఉండగా 28 గ్రామ పంచాయతీలకు 230 మంది రాసినట్లు శంకర్ తెలిపారు.


పరీక్షను పరిశీలిస్తున్న విజయలక్ష్మి

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం: పీడీఎస్‌యూ

సిద్దిపేట అర్బన్: పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో తెరాస ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేటలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజీ-పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి మూడేళ్లు గడుస్తున్నా ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అంటూ మోసపూరిత ప్రకటనలు చేస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. విద్యార్థులు తక్కువగా ఉన్నారనే సాకుతో వసతి గృహాలను ఎత్తివేయాలని చూస్తోందన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం నాయకులు అశోక్, పవన్, హరీశ్, మధు, కిరణ్, కిశోర్, వెంకటేష్, తిరుపతి తదితరులు ఉన్నారు.



నినాదాలు చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఆహార పదార్థాల్లో కొరవడిన నాణ్యత

తేల్చిన ఫోరెనిక్స్ లాబ్

హుస్నాబాద్, న్యూస్‌టుడే: హుస్నాబాద్‌లోని దాబాలు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాణ్యత లేని ఆహార పదార్థాలు వినియోగిస్తున్నట్లు ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ పరీక్షల్లో తేలింది. జులై 10న కల్తీ ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారనే సమాచారంతో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని హోటళ్లు, దాబాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై పోలీసులు ఏకకాలంలో విస్తృత దాడులు నిర్వహించారు. వంట నూనె, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వినియోగించే టమాటా సాస్, కారంపొడి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అదే రోజు రాత్రి ఆహార తనిఖీ అధికారిని పిలిపించి స్వాధీనం చేసుకున్న వాటికి పరీక్షలు నిర్వహించారు. కారంపొడి, టమాటా సాస్, వంటనూనె, ఇతర ఆహార పదార్థాల్లో కల్తీ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ సందర్భంగా అప్పట్లో నలుగురిపై కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న వాటిలో కారం పొడి, సాస్, వంట నూనెలను ఫోరెన్సిక్ ల్యాబొరేటరీకి పరీక్షల నిమిత్తం పంపించారు. వాటికి సంబంధించిన నివేదికలు ల్యాబొరేటరీ నుంచి అందినట్లు సీఐ తెలిపారు. ఇందులో కారం పొడి, సాస్ నాణ్యత లేదని నివేదికలో పేర్కొన్నారని, నివేదిక ఆధారంగా సంబంధితులపై ఆహార కల్తీకి కేసులు నమోదు చేయనున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.


సాస్‌ను పరీక్షిస్తున్న ఆహార తనిఖీ అధికారి


స్వాధీనం చేసుకున్న కారంపొడి

(పాత చిత్రాలు)



☛ రక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటు
☛ పెరుగుతున్న ఆవశ్యకత

☛ తూప్రాన్‌లో ఓ ఇంట్లో చోరీ జరిగింది.. అక్కడ ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల్లో చోరుల చిత్రాలు చిక్కడంతో పోలీసులు వారిని పట్టుకోవడం సులభమైంది.

☛ మెదక్ పట్టణంలోని కలెక్టరేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. అతడిని ఢీకొన్న టవేరా వాహనం వెళ్లిపోయింది. పోలీసులు రాందాస్ చౌరస్తా వద్ద సీసీ కెమెరాలో వాహనాల చిత్రాలు నిక్షిప్తం కావడంతో ఇట్టే గుర్తించారు. వాహన చోదకుడిని అదుపులోకి తీసుకున్నారు.

నిరంతరం.. నిఘా

న్యూస్‌టుడే, వెల్దుర్తి

ఇలా ఈ రెండు చోట్లే కాదు.. జిల్లాలో పలు చోట్ల ఏర్పాటైన నిరంతర నిఘాతో ప్రజలకు రక్షణపై భరోసా కలిగింది. సీసీ కెమెరాల రక్షణ.. పట్టణ ప్రాంతాలకే కాకుండా గ్రామాలకు సైతం విస్తరించింది. దుకాణాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలను దాటి గ్రామాల దారులపై సైతం వాటిని బిగిస్తున్నారు. వీటివల్ల గ్రామాలకు, దుకాణాలకు, వ్యాపార వాణిజ్య సంస్థల్లోకి వచ్చే ప్రతి వ్యక్తి కదలిక తెలుస్తోంది. ఏవైనా అవాంఛనీయ ఘటనలు, చోరీలు జరిగినప్పుడు సీసీ కెమెరాలతో చిత్రీకరించిన దృశ్యాలను చూసుకునే వీలుంటుంది. తద్వారా అనుమానితులను గుర్తించి దొంగలను, సంఘ వ్యతిరేకులను పట్టుకునే అవకాశం ఉండటం గమనార్హం. పలువురు ఇళ్లల్లో సైతం వాటిని బిగించుకుంటున్నారు.

పోలీసుల చొరవతో..

దొంగతనాలను అరికట్టేందుకు, అవాంఛనీయ ఘటనల గురించి ఇట్టే తెలుసుకునేందుకు, నేరరహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆ శాఖ అధికారులు సైతం గ్రామప్రజల్లో సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పించడం విశేషం. వాటి ఏర్పాటుకు పూనుకున్నారు. దాతలు సైతం ముందుకొచ్చేలా చొరవ చూపడంతో వీటిని పలు చోట్ల బిగించారు.

దాతల సహకారంతో..

వెల్దుర్తి: వెల్దుర్తి మండలంలోని మాసాయిపేట గ్రామం 44వ జాతీయ రహదారి పక్కనే ఉంటుంది. ఈ గ్రామం మీదుగానే శ్రీనివాస్‌నగర్ రైల్వేస్టేషన్ సైతం ఉంది. ఇక్కడ సంఘ వ్యతిరేక కార్యకలాపాలు సైతం ఎక్కువగానే జరుగుతుంటాయి. దీంతో చేగుంట పోలీసులు సీసీ కెమెరాల ఆవశ్యకతను గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు స్పందించిన పలువురు ముందుకొచ్చి విరాళాలు అందించారు. సర్పంచి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రస్తుతం నిఘా నేత్రాలను బిగించారు. ప్రధాన దారులపై, చౌరస్తాల వద్ద ఏర్పాటుచేశారు. మొత్తం 80 శాతం గ్రామం సీసీ కెమెరాల నిఘాలో ఉండటం విశేషం. వెల్దుర్తిలో సైతం వాటి ఏర్పాటుకు కృషి జరుగుతోంది.



మాసాయిపేటలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల్లో దృశ్యాలు

ఆలయాల్లోనూ..

శివ్వంపేట: ఆలయాల రక్షణకు ఇవి ఎంతో తోడ్పాటు అందిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. పుణ్యక్షేత్రాలకు స్థానికులతో పాటు దూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు వస్తుంటారు. ఈ క్రమంలో జిల్లాలో ప్రసిద్ధి చెందిన శివ్వంపేట మండలం చాకరిమెట్లలో కొలువైన సహకార ఆంజనేయస్వామి ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రక్షణ ఏర్పాట్లు చేపట్టారు. మొత్తం 16 వరకు బిగించారు. ఇక్కడి అతిథిగృహంలో ఉన్న టీవీ ద్వారా పరిశీలిస్తుంటారు. శివ్వంపేట కస్తూర్బా పాఠశాలలో, ఠాణా వద్ద వాటిని ఏర్పాటుచేయడం విశేషం. శభాష్‌పల్లి మసీదులో పని చేసే ఇమామను శివ్వంపేట-తూప్రాన్ రహదారిపై ఓ క్రేన్ ఢీకొట్టింది. ఈ ఘటనకు సంబంధించి అక్కడి పరిసరాల్లోని దాబాలోని సీసీ కెమెరా చిత్రీకరించిన దృశ్యాలతో వాహనాన్ని పట్టుకోవడం విశేషం.



చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు

పారిశ్రామికవాడలో..

మనోహరాబాద్: మనోహరాబాద్ మండలంలోని పారిశ్రామిక వాడలో సుమారు 100 వరకు చిన్న, పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. ఆటోమోటివ్ పార్కు మార్గంలో నిత్యం వందల వాహనాలు తిరుగుతుంటాయి. రద్దీ అధికంగా ఉంటుంది. ప్రధాన చౌరస్తాలో కానీ, పరిశ్రమలకు వెళ్లే దారుల్లో కానీ సీసీ కెమెరాలు ఏర్పాటుచేయలేదు. పరిశ్రమల యాజమాన్యాలు మాత్రం తమ ఆవరణల్లో బిగించుకున్నాయి. జిల్లాలోనే అతపెద్ద పారిశ్రామికవాడలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. ఇటీవల హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు వచ్చిన జిల్లా పాలనాధికారి భారతి హోళికెరి వాటి గురించి ప్రస్తావించడం గమనార్హం.

● **చిన్నశంకరంపేట:** చిన్నశంకరంపేట మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. చిన్నశంకరంపేట, చందంపేట, మిర్జాపల్లి, కామారం గిరిజన తండాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు అధికంగా నివసిస్తున్నారు. కొత్త వారి సంచారం అధికంగా ఉంటుంది. నేరాలు కూడా అధికంగానే జరుగుతుంటాయి. అందుకే ఆయా చోట్ల వాటిని బిగించాల్సిన అవసరం ఉంది.

● మెదక్ జిల్లాలో పారిశ్రామిక వాడల్లో, రైల్వే స్టేషన్లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. 44, 161వ జాతీయ రహదారులపై సైతం బిగించాలి. జిల్లాలో కాళ్లకల్, ముప్పిరెడ్డిపల్లి, చేగుంట, చిన్నశంకరంపేట మండలాల్లో పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. ఆయా పరిశ్రమల్లో దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాలకు చెందిన కార్మికులు పని చేస్తుంటారు. జిల్లా సరిహద్దు గ్రామాల్లో సైతం వాటిని బిగించాల్సి ఉంది.

● **పెద్దశంకరంపేట:** పలు ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు లేకపోవడంతో నిఘా కొరవడుతోంది. పేట మీదుగా వెళ్లే 161 జాతీయ రహదారిపై తరచూ పలు ప్రమాదాలు జరుగుతున్నా వాటిపై నియంత్రణ లేకుండాపోతోంది. పలు ప్రమాదాల్లో వాహనాలు ఇతర వాహనాలు ఢీకొట్టి తప్పించుకుని పారిపోతున్నాయి. మెదక్ జిల్లా సరిహద్దు అయిన పెద్దశంకరంపేట మండలంలోని జాతీయ రహదారిపై ఎక్కడా అవి లేకపోవడం సమస్యగా మారింది. అందుకే వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

నేరాల అదుపునకు..

నర్సాపూర్ రూరల్: సీసీ కెమెరాలు నేరాల అదుపునకు మార్గాలుగా మారాయి. నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా విద్యాలయంలో వాటిని ఏర్పాటుచేశారు. పట్టణంలో పోలీసులు చొరవ చూపి వాటిని బిగించారు. ప్రధానకూడళ్లలో వాటిని ఏర్పాటుచేశారు. దీంతో చాలావరకు నేరాలు తగ్గాయి. నర్సాపూర్‌లో బీవీఆర్‌ఐటీ కళాశాల యాజమాన్యం 16, పోలీసులు 8 ఏర్పాటుచేయించారు. వ్యాపారులు సైతం ముందుకొచ్చి 36 కెమెరాలను బిగించారు. వీటన్నింటిని స్థానిక ఠాణాకు అనుసంధానం చేశారు. అలాగే మైకులు సైతం బిగించడంతో సూచనలు చేస్తున్నారు. ఇటీవల నర్సాపూర్ సమీపంలో అటవీ మార్గంలో దారిదోపిడీ చేసిన ఇద్దరు దొంగలను సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా గుర్తించి వారిని అరెస్టుచేశారు.



నర్సాపూర్ ఠాణాలో సీసీ కెమెరా చిత్రాలు పరిశీలిస్తూ..

నిఘా రక్షణ

రామాయంపేట: రామాయంపేట, నిజాంపేట మండలాల్లో 22 గ్రామపంచాయతీలు ఉన్నాయి. కాగా గ్రామాల్లో జరిగే అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలను నివారించడానికి సీసీ కెమెరాలు ఎంతో తోడ్పడుతున్నాయి. రామయంపేటలో గతంలో జరిగిన రెండు హత్యకేసుల ఛేదించడంలో ఇవి ప్రధాన పాత్ర పోషించాయి. దీనికితోడు ద్విచక్ర వాహన, గొలుసు దొంగలను సైతం పట్టుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే దాతల సహకారంతో రామాయంపేట మండల కేంద్రంతో పాటు లక్ష్మాపూర్, నిజాంపేట మండలంలో నందిగామ, కల్వకుంట గ్రామాల్లో వాటిని బిగించారు. మిగతా గ్రామాల్లో సైతం వాటిని ఏర్పాటుచేయడానికి పోలీసులు ప్రజల్లో అవగాహన కల్పించారు.



కల్వకుంటలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

జిల్లా కేంద్రంలో..

మెదక్ కలెక్టరేట్: దొంగతనాలు.. రోడ్డు ప్రమాదాలు.. ట్రాఫిక్ సమస్య.. ఇవి జిల్లా కేంద్రమైన మెదక్‌లోని పరిస్థితి. పర్యాటక ప్రదేశాలు ఉండటంతో, వారం సంతలు జరగడంతో ప్రజల రాకపోకలు ఎక్కువ. ఈ క్రమంలో చైన్‌స్నాచింగ్, దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండేవి. దీంతో శాంతిభద్రతల పర్యవేక్షణకు పట్టణంలోని కొత్త బస్టాండ్, రాందాస్ చౌరస్తా, జేఎన్ రోడ్డు, పాతబస్టాండ్, ఆటోనగర్, ఠాణా వద్ద 16 కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటితో పాటు తారకరామనగర్ కాలనీలో, మెదక్-సిద్దిపేట ప్రధానరహదారిపై బిగించారు. దాతల సహకారంతో వీటిని ఏర్పాటు చేయగా, ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చి వద్ద గతంలోనే బిగించారు. పట్టణంలో పోలీసు శాఖ నిక్షిప్తమైన దృశ్యాలను చూసేందుకు ఠాణాలో కేంద్రాన్ని నెలకొల్పింది. 42 ఇంచుల ఎల్‌ఈడీ తెరతో పాటు సీఐ కార్యాలయంలో మానిటర్‌ను ఏర్పాటుచేశారు.



తారకరామనగర్‌లో సీసీ కెమెరా

దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ కలెక్టరేట్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ జిల్లా స్థాయి అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సరోజినీదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, జిల్లాపరిషత్, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు అర్హులని పేర్కొన్నారు. 15 ఏళ్ల సర్వీసు పూర్తయిన వారు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు మండల విద్యాధికారి ద్వారా, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా, ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారితో ధ్రువీకరించిన ప్రతిపాదనలు ఈ నెల 26లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపాలని సూచించారు.

కరాటేలో కాళ్లకల్ విద్యార్థుల ప్రతిభ

మనోహరాబాద్, న్యూస్‌టుడే: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఆరు బంగారు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, బెంగళూరు రాష్ట్రాల నుంచి సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాళ్లకల్‌కు చెందిన సన్‌షైన్ కరాటే క్లబ్‌మాస్టర్ నత్తి మల్లేష్ ఆధ్వర్యంలో పోటీలకు వెళ్లిన విద్యార్థులు వివిధ విభాగాలలో 8 మంది పతకాలు గెలుచుకున్నారు. ఇందులో రింకి, ఊర్మిళ రెండేసి పతకాలు సాధించగా.. సీతాలు, తరుణ్ ఒక్కొటి సాధించారు. సుధాకర్‌కు రజతం, వినేష్‌కు కాంస్య పతకాలు వచ్చాయి.



విజేతలుగా నిలిచిన కాళ్లకల్ విద్యార్థులు

సెప్టెంబర్ 11న సైన్స్ సెమినార్

మెదక్ అర్బన్: వచ్చే నెల 11న జిల్లాస్థాయిలో సైన్స్ సెమినార్ నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని పాఠశాలల్లో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు సైన్స్ సెమినార్ నిర్వహించి ఈ నెల 30న మండల స్థాయిలో చేపట్టే కార్యక్రమానికి ప్రథమ స్థానం పొందిన వారిని పంపించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి పంపించాలని కోరారు. జిల్లా స్థాయిలో మెదక్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో 'స్వచ్ఛభారత్-విజ్ఞానం-సాంకేతికత' అన్న అంశంపై సెమినార్ కొనసాగుతుందని వివరించారు. ఇక్కడ ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు.

మెదక్

వేడుకలు శాంతియుతంగా నిర్వహించాలి

మెదక్ అర్బన్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని మెదక్ సీఐ రామకృష్ణ సూచించారు. ఆదివారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎవరినీ ఇబ్బందులు కలిగించకుండా వేడుకలు సాగించాలన్నారు. డీజేలకు అనుమతి లేదని స్పష్టంచేశారు. నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. అనుమతులు తప్పనిసరన్నారు. మెదక్ గ్రామీణ ఎస్ఐ లింబాద్రి పాల్గొన్నారు.

అంతర్గతం.. ఇబ్బందికరం


మద్దుల్‌వాయిలో ఇలా..

న్యూస్‌టుడే, హవేలిఘణపూర్, మెదక్ అర్బన్

గ్రామానికి వెళ్లడం ఒక ఎత్తయితే అక్కడి నుంచి ఇంటికి రావడం మరో ఎత్తు అవుతోంది. ఓ చోటి నుంచి మరోచోటికి వెళ్లేందుకు ప్రభుత్వం అంతర్గత దారులను నిర్మించింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. అవి అధ్వానంగా మారడంతో రాకపోకలకు కష్టాలు తప్పడం లేదు. వాటి నిర్వహణ లోపించడంతో ఈ దుస్థితి నెలకొంది. ఉమ్మడి మెదక్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న అంతర్గత దారులు అధ్వానంగా ఉండటంతో అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు.

మట్టితో నిర్మించడంతో

ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో మట్టి దారులే నిర్మించడంతో అవి కాస్త వర్షానికే బురదమయంగా మారుతుండటంతో ప్రయాణానికి అవస్థలు ఎదురవుతున్నాయి. పలు చోట్ల నిర్వహణ కరవై అధ్వానంగా తయారయ్యాయి. ప్రజలు సీసీ వేయాలని అధికారులను ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. పలు చోట్ల గుంతలు ఏర్పడటంతో వాటిల్లో వర్షం నీరు నిలవడంతో వాహనాలు వాటిల్లో పడిపోతున్నాయి.


రాజ్‌పేట్‌లో బురదమయంగా దారి


మల్కాపూర్ తండాలో..


అవుసులపల్లిలో..

పలుచోట్ల పరిస్థితి ఇలా..

● హవేలిఘణపూర్‌లో ఇటీవల కొన్ని దారులను సీసీలుగా మార్చారు. మరికొన్ని మట్టితోనే ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ● మద్దుల్‌వాయి గ్రామానికి వెళ్లే దారి మట్టితో ఉండటమే కాకుండా గుంతలు ఏర్పడటంతో పలు ప్రమాదాలు సైతం జరిగాయి. ● బూర్గుపల్లి పరిధిలోని తండాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.
● రాజ్‌పేట్‌లో ఉన్న దారులు అధ్వాన స్థితికి చేరాయి. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు అవి బురదమయం అయ్యాయి.
● గంగాపూర్‌లో మట్టితో నిర్మించిన దారులే ఇప్పటికీ దిక్కు. వాటిపై ప్రయాణం కష్టంగా మారింది.
● తొగిట పరిధిలోని సుల్తాన్‌పూర్ తండాకు, రాయిన్‌చెర్వుకు వెళ్లే దారుల్లో కంకర తేలడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ● వాడి పరిధిలోని దూప్‌సింగ్ తండాలో రోడ్లన్నీ మట్టివే కావడం గమనార్హం.
● మెదక్ మండలం పాతూర్ పరిధిలోని మోటకాడి తండాలో అన్ని దారులు అధ్వానంగా ఉన్నాయి.
● అవుసులపల్లిలో ప్రధాన దారి మొత్తం గుంతలమయం కావడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని విద్యార్థులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● చిట్యాలలో సైతం పరిస్థితి ఇలాగే ఉంది.
● జానకంపల్లి పరిధిలోని సంగాయిగూడ తండాలో సీసీ దారులు లేకపోవడంతో గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారు.

వ్యవసాయ సమాచారం

హవేలిఘణపూర్: రైతులకు బ్యాటరీ పంపులు అందుబాటులో ఉన్నాయని స్థానిక ఏవో నాగమాధురి తెలిపారు. రూ.2,800 చెల్లించి వీటిని తీసుకోవచ్చని చెప్పారు. త్వరలో పెట్రోల్ పంపులు సైతం అందుబాటులోకి రానున్నాయని, అవసరం ఉన్న రైతులు తమ పట్టా పుస్తకం నకలుతో వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వరి రైతులు ఎకరానికి రూ.580 చెల్లించి ఫసల్ బీమా పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గ్యాస్ సమాచారం

మెదక్ కలెక్టరేట్: పట్టణంలోని మహలక్ష్మి గ్యాస్ ఏజెన్సీ (భారత్ గ్యాస్) ద్వారా ఆగస్టు 20 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు ఈనెల 21న సిలిండర్లు అందజేయనున్నట్లు మేనేజర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇబ్బందులు తలెత్తితే 08452-222201, 222866 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ కోసం 9440156789.

ఆర్టీసీ బస్సుల వేళలు



మెదక్ కలెక్టరేట్: మెదక్ ప్రధాన ప్రయాణ ప్రాంగణం నుంచి రోజూ వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సుల వేళలు ఇలా..
● ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి మధ్యాహ్నం 1.30 ని.లకు.
.● అమలాపురం పట్టణానికి సాయంత్రం 4.15 ని.లకు..
● కాకినాడకు సాయంత్రం 4.55 ని.లకు..● వయా తూప్రాన్ మీదుగా జూబ్లీ బస్‌స్టేషన్‌కు డీలక్స్ బస్సులు ప్రతి 20 ని.లకు..● వయా నర్సాపూర్ మీదుగా జేబీఎస్‌కు ఆర్డీనరీ బస్సులు ప్రతి 20 ని.లకు..● వయా నర్సాపూర్ మీదుగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌కు ప్రతి గంటన్నరకు..
● పటాన్‌చెరుకు ప్రతి 20 ని.లకు..● సిద్దిపేట, బొడ్మట్‌పల్లిలకు ప్రతి అరగంటకు..● చేగుంటకు ప్రతి 40 ని.లకు..
● జహీరాబాద్‌కు వయా బొడ్మట్‌పల్లి మీదుగా ఉదయం 7.50 ని.లకు, మధ్యాహ్నం 2 గంటలకు..● ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయలకు ప్రతి రెండు గంటలకోసారి..

చర్యలు తీసుకోవాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

హవేలిఘణపూర్: మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో ఆదివారం టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్నానాల గదులను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తున్నాయని తెలిపారు. గదుల్లో దీపాలు వెలగడం లేదని, పంకాలు పని చేయడం లేదన్నారు. ఇక రాత్రి వేళల్లో కుక్కలు గదుల్లోకి వస్తున్నాయని చెప్పారు. వీటిని సంక్షేమాధికారి దృష్టికి తీసుకెళ్తే గుత్తేదారుకు చెబుతానని అంటున్నారని చెప్పారు. ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇబ్బందులు తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వసతిగృహాల కోసం రూ.కోట్లు వెచ్చించినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. సంఘం మండలాధ్యక్షుడు విజయ్, బాబు, శ్రీను, రాజు, భూమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెం.223 రద్దుకు డిమాండ్

మెదక్ అర్బన్: జీవో నెం.223ని రద్దు చేసి 302 అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మెదక్ మండల, చిన్నశంకరంపేట నాయకులు యాదవరెడ్డి, సిద్దిరాములు, కిష్టయ్య, శివప్రసాద్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్ నిబంధనలు వచ్చినందున విద్యాశాఖ ఒకే గొడుగు కిందికి వచ్చిందని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులకు అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. దీనికి అడ్డంకిగా ఉన్న జీవో 223ను వెంటనే రద్దు చేసి గతంలోని జీవో 302 ప్రకారం ఉపాధ్యాయులకు కళాశాలల్లో 40 శాతం అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించాలన్నారు. అలాగే విద్యార్థులు తక్కువగా ఉన్న సర్కారు బడులను మూసివేయడం తగదని, విద్యావ్యవస్థను పటిష్ఠం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

బస్వరాజ్‌కు సన్మానం



బస్వరాజ్‌ను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

మెదక్ అర్బన్: కిలిమంజారో పర్వతాన్ని స్వాతంత్ర్య దినోత్సవం రోజున (ఈ నెల 15) అధిరోహించిన బస్వరాజ్‌ను వాసవీ, వనితాక్లబ్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. మెదక్‌లోని జీకేఆర్ గార్డెన్స్‌లో అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాలతో సత్కరించి జ్ఞాపిక అందించారు. అనంతరం వాసవీ క్లబ్ అధ్యక్షుడు గంజి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణతో పాటు మెదక్ జిల్లా పేరుప్రతిష్ఠలను చాటిచెప్పిన బస్వరాజ్ పట్టుదల ప్రశంసనీయమని, ముమ్ముందు ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. బస్వరాజ్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాలన్నదే ముందున్న ఆశయమని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. వనితా క్లబ్ అధ్యక్షురాలు రాగి వనజ, కార్యదర్శి వింధ్య, వాసవీ క్లబ్ కార్యదర్శి మశ్చేంద్రనాథ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా బోనాల ఊరేగింపు

చందంపేట (చిన్నశంకరంపేట): మండలంలోని చందంపేటలో గ్రామ దేవతల పండగలను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఆయా ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రజలు సమష్టిగా నిర్వహించిన పండగలో స్థానికులే కాకుండా, సమీప గ్రామాల భక్తులు సైతం పాల్గొన్నారు. మహిళలు బోనాలను అందంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.


బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

పోచారం ప్రాజెక్టులోకి వరద


ప్రాజెక్టులోకి వచ్చిన నీరు

హవేలిఘణపూర్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని పలు చెరువుల్లోకి వరద నీరు చేరడంతో అవి కళకళలాడుతున్నాయి. వాగులు పొంగి పొర్లుతున్నాయి. మండల పరిధిలో ఉన్న పోచారం ప్రాజెక్టులోకి సైతం నీరు రావడంతో జలకళతో ఉట్టిపడింది. దీంతో పంటలు పండుతాయని అన్నదాతలు సంతోషం వ్యక్తం చేశారు. బోరుబావుల్లో భూగర్భజలాలు పెరుగుతాయని హర్షం వ్యక్తం చేశారు.

మెదక్

నేడు నందిని సిధారెడ్డి రాక

నర్సాపూర్ రూరల్: క్విట్ ఇండియా ఉద్యమం చేపట్టి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎల్లంకి డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సాహిత్య పరిషత్ అకాడమీ ఛైర్మన్ నందిని సిధారెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఉంటుందని వివరించారు.

మరమ్మతులకు వినతి

న్యూస్‌టుడే, బాగీర్తిపల్లి, చిన్నశంకరంపేట



సమస్య: స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రక్షిత తాగు నీటి పథకం ట్యాంకు శిథిలమై ప్రమాదకరంగా మారింది. పిల్లర్లు బీటలు వారాయి. నీళ్లు సైతం లీకవుతున్నాయి. మరమ్మతులు చేయించి ప్రమాదాన్ని నివారించాలి.

– యాదమ్మ, బాగీర్తిపల్లి

వివరణ: శిథిల ట్యాంకులను గుర్తించి మరమ్మతులు చేయించేందుకు ప్రతిపాదనలు పంపించాం. నిధుల లభ్యతను బట్టి పనులు చేయిస్తాం.

– నిఖిల, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, చిన్నశంకరంపేట

సమస్యలపై స్పందించండి

మీ ఊరిలో తాగునీటి కాలుష్యమా...! రోడ్డుపై గుంతలా...!మురికి కాలువలు శుభ్రం చేయడం లేదా..! అభివృద్ధి పనులు పూర్తి కాలేదా..! మీ ప్రాంతం లోని సమస్యలను 'ఈనాడు' కు వాట్సాప్ ద్వారా తెలియజేయండి. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. సమస్యలను తెలియజేసే స్పష్టమైన ఫోటోతో పాటు మీ పేరు, ప్రాంతం వివరాలతో ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్లు
మెదక్ అర్బన్: 9553026695
రామాయంపేట: 9440231031
చిన్నశంకరంపేట: 8008573215

శిథిలావస్థలో వైద్య ఉపకేంద్రం



న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

సమస్య: మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలో వైద్య ఉప కేంద్ర భవనం శిథిలావస్థకు చేరింది. ఇందులో సేవలు నిలిపివేసి ఏళ్లు గడుస్తున్నాయి. భవనానికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలి.

– శ్రీనివాస్, చిన్నశంకరంపేట

వివరణ: శిథిల భవనానికి మరమ్మతులు చేయించడానికి ప్రతిపాదనలు పంపిస్తాం.

– సవిత, వైద్యాధికారి, చిన్నశంకరంపేట

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

చిన్నశంకరంపేట: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు బందెల సాయిలు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశానికి, కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు మరువలేనివని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు. రాంచందర్, మల్గ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ పటానికి పూలమాల వేస్తున్న నాయకులు



అధ్వానంగా దారి..

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

సమస్య: మెదక్-చేగుంట మార్గంలో పనుల జాప్యంతో పలుచోట్ల రహదారిపై వర్షం నీరు నిలిచిపోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ద్విచక్ర వాహనాలు జారి కిందపడిపోతున్నాయి. చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలి.

– నాగరాజురెడ్డి, చిన్నశంకరంపేట

వివరణ: రహదారిపై వర్షం నీరు నిలువకుండా, బురదమయం కాకుండా వెంటవెంటనే చర్యలు తీసుకుంటాం.

– వెంకటేష్, జేఈ, ర.భ.శాఖ, చిన్నశంకరంపేట



రాకపోకలకు కష్టం

సమస్య: ప్రధాన రహదారి నుంచి చల్మెడ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయం కావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో వాహనాలు తరచూ పాడవడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతలు పూడ్చాలి.

– నాగరాజు, చల్మెడ, నిజాంపేట

వివరణ: ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు సూచిస్తాం. రోడ్డు బాగుకు చర్యలు తీసుకునేలా చూస్తాం.

– ఆనందరావు, తహసీల్దార్ నిజాంపేట



రహదారిపైనే మురుగు

న్యూస్‌టుడే, రామాయంపేట

సమస్య: పట్టణంలోని రాజేంద్రనగర్‌లో మురుగు కాలువ పూడుకుపోయింది. దీంతో మురుగు రహదారిపైనే పారుతోంది. రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. కాలువ బాగు చేయించి సమస్య పరిష్కరించాలి.

– శివరాం, రామాయంపేట

వివరణ: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

– శ్రీహరిరాజు, ఈవో, రామాయంపేట

గులేర్‌లకు భలే గిరాకీ



మెదక్: పట్టణంలో కోతుల బెడద రోజురోజుకు ఎక్కువవుతోంది. వానరాలు కలిగిస్తున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. తలుపు తెరిచి ఉంటే చాలు ఇళ్లల్లో చొరబడుతున్నాయి. చేతిలో ఏదైనా కవరు కనిపిస్తే చాలు దాడి చేసి లాక్కెళ్తున్నాయి. ఇళ్ల వద్ద వాకిళ్లలో, డాబాలపై ఏదైనా ఆరబోయడం సమస్యగా మారింది. కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తుండటంతో జనం తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కోతుల నుంచి రక్షణకు గులేర్‌లను వినియోగించడం బాగా పెరిగింది. రబ్బరుతో తయారుచేసిన గులేర్‌లో చిన్నసైజు రాళ్లుపెట్టి కొడితే కోతులు భయపడి పారిపోతున్నాయి. దీంతో ఇళ్లల్లో ఉండే వారితో పాటు, వ్యాపారులు, రహదారి మీద తోపుడు బండ్లపై పండ్లు, మక్కబుట్టలు విక్రయించేవారు వీటిని కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో పట్టణంలో వీటి విక్రయాలు పెరిగాయి. మెదక్ పరిసర మండలాల్లోని పలు గ్రామాల్లో సైతం కోతుల సమస్య తీవ్రంగా ఉండటంతో విక్రయదారులు ఆయా గ్రామాల్లో సైతం తిరిగి వాటిని విక్రయిస్తున్నారు.



విశ్వహిందూ పరిషత్- భజరంగదళ్ రాష్ట్రస్థాయి సమావేశాలకు ఆదివారం రామాయంపేట నుంచి కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. భజరంగదళ్ జిల్లా ప్రముఖ్ భాను, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, సంగమేశ్వర్, రమేష్, ముత్యాలు, మల్లేశం తదితరులు ఉన్నారు.

– న్యూస్‌టుడే, రామాయంపేట

వరాహాల సంచారం... వ్యాధులకు అవకాశం



నర్సిఖేడ్‌లో.

మెదక్ కలెక్టరేట్ : ఎక్కడ చూసినా వరాహాల సమూహం.. ఇళ్ల ముందు గుంతలు తవ్వడం.. చెత్తకుప్పల వద్ద ఆహారం తినడం.. ఇదీ జిల్లా కేంద్రంలో కనిపిస్తున్న దృశ్యాలు. వరహాలు పట్టణం నుంచి తరలించాలని పురపాలిక అధ్యక్షులు ఆదేశించినా బల్దియా అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు. అసలే వర్షకాలం కావడంతో వరహాల వల్ల మెదడు వాపు వంటి వ్యాధి సంక్రమించి మృతి చెందిన ఘటనలు గతంలో పట్టణంలో చోటుచేసుకున్నాయి.

ఇటీవల కాలంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో వాటి పెంపకం పెరిగింది. దీంతో అవి ఇళ్లల్లోకి రావడం.. వీధుల్లో చెత్తాచెదారం పారబోసే చోట సంచరిస్తున్నాయి. ఇళ్ల ముందు ఉన్న మట్టిని తవ్వుతూ, చెత్తను చిందరవందర చేస్తున్నాయి. ఈ సమస్యపై గత రెండు మున్సిపల్ సమావేశాల్లో కౌన్సిల్ సభ్యులు లేవనెత్తారు. యుద్ధప్రాతిపదికన సమస్య పరిష్కరించాలని ఛైర్మన్ ఆదేశించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే వ్యాధులు సంక్రమించే అవకాశం లేకపోలేదు. ఈ విషయమై హెల్త్‌అసిస్టెంట్ షాదుల్లాను వివరణ కోరగా వరహాలను పట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రోడ్లపై జర భద్రం!

న్యూస్‌టుడే, మెదక్ అసలే ఉన్నది ఒకే ఒక్క మార్గం. వాహనాల రద్దీ పెరిగి రాకపోకలకు అసౌకర్యం. ఆపై అడ్డదిడ్డంగా పశువుల సంచారం. దీంతో మెదక్ పట్టణంలోని ప్రధాన రహదారిపై ప్రయాణం ప్రమాదభరితంగా మారింది. జిల్లా కేంద్రంగా మారాక మెదక్‌లో వాహనాల రద్దీ పెరిగింది. రోడ్డు ఇరుగ్గా ఉండగా, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు మూగజీవాలతో సమస్య మరింతగా పెరిగింది. ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో ఎద్దులు, ఆవులు పట్టణంలోని ప్రధాన రహదారిపై సంచరిస్తున్నాయి. గుంపులు గుంపులుగా అడ్డదిడ్డంగా తిరుగుతుండటంతో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బంది అంతా ఇంతా కాదు. పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ఇదే పరిస్థితి. పెద్దసంఖ్యలో పశువులు రాత్రి, పగలు రహదారిపైనే ఉంటున్నాయి. పలుచోట్ల గంటల కొద్ది రహదారి పక్కనే తిష్టవేసి కూర్చుంటున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. వీటి మూలంగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పురపాలక సంఘ అధికారులు, పోలీసులు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

పిల్లుట్ల, లింగోజిగూడ తండా (శివ్వంపేట): మండలంలోని పిల్లుట్ల గ్రామపంచాయతీ లింగోజిగూడ గ్రామంలో జగదాంబ దేవీ, సేవాలాల్ మహరాజ్ మందిరంలో ఆదివారం ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ మేరకు గిరిజనులు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవాలలో గ్రామ సర్పంచి హెచ్.సులోచన, నర్సింహరెడ్డి, గిరిజనులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం.. నిరుపయోగం

పాపన్నపేట: మండల పరిధిలోని అర్కెల గ్రామం మొదటి వార్డులోని ప్రజలు కొన్ని నెలలుగా నీటి సమస్య ఎదుర్కొంటున్నారు. బోరుమోటారు బావిలోకే పడిపోవడంతో దాన్ని ఇంతవరకు బయటికి తీయకపోవడం గమనార్హం. ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైందని స్థానికులు వాపోతున్నారు. ట్యాంకులోకి నీటి సరఫరా నిలిచిపోవడంతో అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి సమస్య తీర్చేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



కరవు సీమకు... గోదావరి జలాలు

ఈనాడు, సంగారెడ్డి

కరవు సీమకు గోదావరి జలాలు అందించేందుకు తొలి అడుగు పడింది. బోర్లు, వర్షాధారంగా సాగు చేసే భూములకు కాలువల ద్వారా నీళ్లందించేందుకు కార్యాచరణ ప్రకటించారు. ఈ విషయమై ప్రజల నుంచి అభ్యంతరాలు, విజ్ఞప్తులు స్వీకరించనున్నారు. ఏయే సర్వే సంఖ్యల్లోని భూముల నుంచి కాలువలు వెళతాయి? ఎన్ని గ్రామాల రైతులకు దీని వల్ల మేలు చేకూరుతుంది అనే పూర్తి వివరాలను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 23న నారాయణఖేడ్‌లో పర్యావరణ బహిరంగ విచారణ నిర్వహించనున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని నాలుగు మండలాల్లోని ఆయకట్టుకు సాగునీరందించేలా ప్రణాళిక రూపొందించారు. 19వ ప్యాకేజీలో భాగంగా హత్నూర, అందోలు, నారాయణఖేడ్, కల్హేర్ మండలాల్లోని 38 గ్రామాలకు నీరందించనున్నారు. ఈ ప్యాకేజీలో సంగారెడ్డితోపాటు మెదక్ జిల్లాలోని ఎనిమిది మండలాలకూ లబ్ధి చేకూరనుంది. ఇప్పటికే పుల్కల్ మండలంలో అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో సింగూరు కాల్వల ద్వారా సాగునీరు ఇస్తున్నారు. ఈ క్రమంలో మల్లన్నసాగర్ నుంచి సింగూరు జలాశయం వరకు ప్రధాన కాలువను తవ్వనున్నారు. దీనికి అనుసంధానంగా మరో రెండు కాల్వల ద్వారా నాలుగు మండలాల్లోని 38 గ్రామాలకు నీళ్లిచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పుల్కల్, అందోలు మండలాల్లోని 37,500 ఎకరాల ఆయకట్టుకు అవసరమైన సాగునీటిని ఇప్పటికే సింగూరు ద్వారా అందిస్తున్నారు. జలాశయంలో నీళ్లు లేని సమయంలోనూ మల్లన్నసాగర్ ద్వారా తెచ్చిన నీటిని ఈ కాలువల ద్వారా ఇవ్వనున్నారు. ఇలా పుల్కల్ మండలంలోని గ్రామాలకూ ప్రయోజనం అందనుంది.

ఇలా చేస్తారు....

ఈ కాలువల్లో ఎప్పుడూ 3.5మీటర్ల మేర నీళ్లు ఉండేలా చూస్తారు. అవసరాల మేరకు నీటిని వదిలేలా జిల్లాలో 15 చోట్ల రెగ్యులేటర్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. సింగూరులో నీళ్లు తగ్గగానే నింపుకోవడంతో పాటు అవసరాలకు తగినట్లుగా దిగువకూ వదిలే వీలుంటుందని నీటిపారుదల శాఖ అధికారులు వివరిస్తున్నారు.

వివరాలిలా....

- 19వ ప్యాకేజీకి సంబంధించి ప్రధాన కాలువ మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని మహమ్మదాబాద్ వద్ద ప్రారంభమై పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట వద్ద సింగూరులో కలుస్తుంది.
- ఈ ప్యాకేజీలోని కుడి కాలువ-1 ద్వారా 78వేల ఎకరాలకు, కుడి కాలువ -2ద్వారా 39వేల ఎకరాలకు సాగునీరిస్తారు.
- హత్నూర, అందోలు, కల్హేర్, నారాయణఖేడ్‌లలోని 38గ్రామాల్లోని రైతులకు ప్రయోజనం అందుతుంది. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కలిపి 1.17 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లివ్వనున్నారు.
- మెదక్‌లో 283.31ఎకరాలు, సంగారెడ్డిలో 243.38 ఎకరాల భూమిని కాలువల నిర్మాణం కోసం సేకరించనున్నారు.
- రెండు జిల్లాల్లో కలిపి 37కిలోమీటర్ల మేర కాలువలను తవ్వుతారు.

- 1.17లక్షల ఎకరాలకు సాగు నీరిచ్చేలా కసరత్తు
- 37 కిలోమీటర్ల మేర కాలువలు తవ్వేలా కార్యాచరణ
- ప్రజలకూ అవగాహన కల్పించేలా అధికారుల ఏర్పాట్లు
- 23న ఖేడ్‌లో పర్యావరణ బహిరంగ విచారణ
- ఇదీ ప్యాకేజ్ 19కి సంబంధించిన ప్రణాళిక


అనంతగిరి జలాశయం నుంచి రంగనాయక్ సాగర్‌కు గోదావరి జలాలను తరలిచేందుకు తవ్విన కాలువలు


కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా అనంతగిరి జలాశయం వద్ద నిర్మిస్తున్న సర్జ్ పూల్

ప్రధాన కాలువ వెళ్లే గ్రామాలిలా...

- హత్నూర: సికింద్లాపూర్, దేవులపల్లి, కాసాల.
- పుల్కల్: కొర్పోల్, సుల్తాన్‌పూర్, బద్రిగూడెం, చౌటకూరు, పోసానిపల్లి, కొండారెడ్డిపల్లి, ముదిమాణిక్యం, బస్వాపూర్, పెద్దారెడ్డిపేట

ప్రజాభిప్రాయ సేకరణ...

ఈ కాలువల నిర్మాణాలకు సంబంధించి అవసరమైన భూములను సేకరించేలా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. సర్వే సంఖ్యల వారీగా అన్ని వివరాలనూ సిద్ధం చేస్తున్నారు. 19వ ప్యాకేజీలో పూర్తి చేసే కాలువల ద్వారా రెండు జిల్లాల్లోని 1.17లక్షల ఎకరాలకు సాగునీరందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా సంగారెడ్డి జిల్లాలోని 11 మండలాల్లోని 1.86లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ప్యాకేజీ 19కి సంబంధించి పర్యావరణ బహిరంగ విచారణను ఈనెల 23న నారాయణఖేడ్‌లోని 'మా' ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 11గంటల నుంచి నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.


గోమాతకు పూజలు చేస్తున్న మహిళలు

వన భోజనాలు.. ఆటపాటలతో సందడి

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఆర్యవైశ్యులు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. అంతకు ముందు గోమాతకు పూజలు చేశారు. కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

సింగూరు ప్రాజెక్టులోకి వరద

300 క్యూసెక్కుల నీరు చేరిక

పుల్కల్: నెల రోజుల తరువాత మళ్లీ సింగూరు ప్రాజెక్టులోకి వరద కొనసాగుతోంది. అల్పపీడన ప్రభావంతో ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద రాక ప్రారంభమైంది. ఆదివారం సాయంత్రానికి 300 క్యూసెక్కుల వరద నీరు చేరింది. పై నుంచి వరద ఉద్ధృతి కొనసాగుతోందని నీటి పారుదలశాఖ డిప్యూటీ ఈఈ బాలగణేష్ తెలిపారు.

ముగిసిన శ్రావణ సందడి


పోచమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు

చాకరిమెట్ల, చిన్నగొట్టిముక్ల (శివ్వంపేట): శ్రావణమాసంలో చివరి ఆదివారం, మాస శివరాత్రి సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్లలో వెలిసిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి 1,116 నాగవల్లి దళార్చన, రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు దేవదత్తశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. విశాలమైన సత్యనారాయణస్వామి వ్రత మండపంలో సామూహిక వ్రతాలు చేపట్టారు. ప్రభురాజ శర్మ, దేవీప్రసాద్ శర్మ తదితరులు ఉన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో పూజలు

తునికి, కౌడిపల్లి: మండల పరిధిలోని తునికి నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. పూజలు చేపట్టడంతో పాటు ఒడి బియ్యం, బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున వచ్చారు. పూజారి శివప్ప ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు కొనసాగాయి. ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్, సిబ్బంది సౌకర్యాలను పర్యవేక్షించారు. మధ్యాహ్నం పరిసరాల్లో విందు భోజనాలు చేయడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడింది.

వెల్దుర్తి: వెల్దుర్తి పట్టణ శివారులో వెలిసిన దేవతల చెరువు వద్ద కొలువైన ప్రసిద్ధి చెందిన గోనె మైసమ్మ అమ్మవారికి ఆదివారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. వెల్దుర్తి పరిధిలోని అంగడిపేటవాసులు, గ్రామ సేవకులు ఆలయ పరిసరాల్లో వన భోజనాలు చేశారు. వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. మహిళలు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ పరిసరాల్లోనే వన భోజనాలు చేశారు.


చాకరిమెట్లలో సహకార ఆంజనేయస్వామికి ఆకు పూజ


సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

నిధులు లేక నిస్సహాయత!

(మొదటిపేజీ తరువాయి) కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. మరోవైపు 14వ ఆర్థిక సంఘం నిధులు జడ్పీలకు ఇవ్వకుండా నేరుగా పంచాయతీలకు ఇస్తోంది. భూముల క్రయ విక్రయాల విషయంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. ఆదాయం కూడా అదే తీరున ఉంది. అయితే ఆయా స్టాంప్ డ్యూటీ నిధులు రాకపోవడంతో మరింత ప్రభావం పడింది. 2014-18 వరకు కేవలం స్టాంప్ డ్యూటీ బకాయిలు రూ.11.97 కోట్లు పేరుకుపోయాయి.

పనులు ఇలా..,

ఉమ్మడి జిల్లాలో ఇసుక, కంకర, మట్టి, ఇతర మైనింగ్ పరిశ్రమల నుంచి రవాణా, తయారు చేసిన వాటికి ప్రభుత్వానికి సంబంధిత నిర్వాహకులు పన్నులు జమ చేస్తారు. వాటిని ప్రభుత్వం ఖజానాలో వేసుకున్న అనంతరం తిరిగి జడ్పీకి ఇవ్వాల్సినవి ఇవ్వడం లేదు. వాస్తవానికి మూడు నెలలకోసారి నాలుగు విడతలుగా జిల్లా పరిషత్‌కు నిధులు కేటాయించాలి. వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, తాగునీటికి కేటాయిస్తారు. 30 శాతం సాధారణ పనులకు, 15 శాతం ఎస్సీలకు, 6 శాతం ఎస్టీలకు, 15 శాతం మహిళా శిశు సంక్షేమం, 14 శాతం మంచినీటి వినియోగం, 16 శాతం కార్యాలయంలో ఖర్చులు, సామగ్రికి, 4 శాతం విపత్తులు, వరదలు వస్తే వినియోగించాలి. అయితే నిధులు లేమి వల్ల, పనులు లేక ప్రజాప్రతినిధులు, అధికారులు మల్లగుల్లాలు పడాల్సి వస్తోంది.

● పల్లెల్లో పాఠశాల, అంగన్వాడీ, సామాజిక తదితర ప్రభుత్వ భవనాలు, సీసీ రహదారులు, మురుగు కాల్వలు, మట్టిదారులు, ప్రహరీలు, ఇతర తాగునీటి అవసరాలకు ఈ నిధులను వెచ్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం కనీసం పారిశుద్ధ్య నిర్వహణకు తమ వద్ద నిధులు లేవని, గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఉందని జడ్పీటీసీలు వాపోతున్నారు. పలుసార్లు సమావేశాల్లోనూ ప్రస్తావించినా ప్రయోజనం లేదని పేర్కొంటున్నారు. ఈ విషయమై పలుసార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లామని జడ్పీ అధ్యక్షురాలు రాజమణి పేర్కొంటున్నారు.

ఇతర శాఖలకు మళ్లిస్తున్నారు

– శ్రీకాంత్ గౌడ్, జడ్పీటీసీ, పటాన్‌చెరు

జడ్పీకి రావాల్సిన సీనరేజి నిధులను ఇవ్వడం లేదు. జిల్లాలో వివిధ పన్నుల రూపంలో వచ్చే నిధులను ప్రభుత్వం తన ఖజానాలో జమ చేయించుకుంటోంది. వాటిని జడ్పీకి ఇవ్వకుండా మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ తదితర పథకాలకు మళ్లిస్తోంది. గత పాలకులు అభివృద్ధిని పట్టించుకోలేదని ప్రకటనలు చేస్తున్న అధికార పార్టీ నాయకులు, అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా జడ్పీకి నిధులు ఎందుకు కేటాయించడం లేదు. రహదారులు, భవనాల అభివృద్ధి అంటూ పేర్కొంటున్నారు. జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాలకు 50 శాతం నిధులు మళ్లిస్తున్నారు. అధికార యంత్రాంగం ఆ రెండు నియోజవర్గంలోనే గ్రామ, రాష్ట్ర స్థాయిలోనే పనులు చేసుకునేలా చేస్తున్నారు.

ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం

రవి, ఉమ్మడి జిల్లా, జడ్పీసీఈవో, సంగారెడ్డి



సమైక్య రాష్ట్రంలో బకాయి ఉన్న నిధులు జడ్పీకి వస్తాయో రావో తెలియదు. 2014 నుంచి రావాల్సిన బకాయిలపై ఉన్నతాధికారులకు గతంలోనే లేఖల ద్వారా విన్నవించాం. వారి నుంచి ఇప్పటి వరకు సమాచారం లేదు. నిధుల సమస్య జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. ప్రభుత్వం కేటాయింపులు చేస్తే దానికి అనుగుణంగా కార్యాచరణ చేపడతాం.

నోటీసుల కలకలం.. అన్నదాతల్లో కలవరం

(మొదటిపేజీ తరువాయి) వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని తెరాస ప్రకటించింది. కుటుంబానికి రూ.లక్ష మేర మాఫీ ఉంటుందని ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక నాలుగు విడతల్లో బ్యాంకులకు రుణమాఫీకి సంబంధించిన మొత్తాన్ని విడుదల చేసింది. చివరి రెండు విడతలు దాదాపు ఐదు నెలల కిందట ఒకేసారి విడుదల చేసింది. ఫలితంగా మెజార్టీ అన్నదాతలు పాత రుణం నుంచి గట్టెక్కారు. ఇదంతా బాగానే ఉన్నా రీ-షెడ్యూల్ చేసిన వారిని ప్రభుత్వం పట్టించుకోలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రుణమాఫీ ప్రక్రియ చేపట్టినా రైతులకు మేలు చేయాలన్న లక్ష్యంతో 2014లో రాష్ట్రంలో మూడు జిల్లాల్లో రుణాలు రెన్యువల్ కాకుండా, రీ-షెడ్యూల్ చేయాలని ప్రభుత్వం, బ్యాంకర్ల మధ్య అవగాహన కుదిరింది. దాంట్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాను దీనికి ఎంపిక చేశారు. సాధారణంగా రెన్యువల్ చేస్తే ప్రభుత్వం విడతలవారీగా బ్యాంకుల్లో రుణమాఫీ కింద జమ చేసే మొత్తం పోనూ కొంతమేర మాత్రమే కొత్తగా రుణం ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. సాగు విస్తీర్ణం, స్కేల్ఆఫ్ ఫైనాన్స్, పాత రుణం ఆధారంగా ఎంత ఇవ్వాలనేది నిర్ణయిస్తారు. అదే రీ-షెడ్యూల్ అంశానికొస్తే పాత రుణానికి వందశాతం మళ్లీ తీసుకునే వెసులుబాటు కల్పించారు. ఉమ్మడి మెదక్ జిల్లాను దీనికి ఎంపిక చేసినా నాడు కొన్ని బ్యాంకులు మాత్రమే దీనికి ముందుకు వచ్చాయి. మెజార్టీ బ్యాంకులు రెన్యువల్ వైపు మొగ్గు చూపాయి. ఈ క్రమంలో రెన్యువల్ చేసుకున్న అన్నదాతలకు ప్రభుత్వం నాలుగు విడతల్లో రుణమాఫీ వర్తింపజేసింది. కానీ రీ-షెడ్యూల్ చేసిన వారికి సంబంధించి విడుదల చేయలేదు.

మొత్తం 10,890 మంది...

జిల్లాలో 2014లో 10,890 మంది రైతులు రుణాలు రీ-షెడ్యూల్ చేయించారు. వీరికి సంబంధించి ప్రభుత్వం రూ.44.5 కోట్లు రుణ మాఫీ కింద బ్యాంకులకు జమ చేయాలి. నాడు ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్, ఏపీజీవీబీ, యుకో, అలహాబాద్, కరూర్ వైశ్య బ్యాంకులు రుణాలు రీ-షెడ్యూల్ చేశాయి. దీంట్లో సింహభాగం ఎస్‌బీఐ పరిధిలో ఉండడం గమనార్హం. మూడున్నరేళ్లు దాటినా రుణమాఫీ డబ్బుల్ని ప్రభుత్వం జమ చేయకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ మధ్య ప్రజ్ఞాపూర్ ఏపీజీవీబీ దాదాపు 150 మంది రైతులకు నోటీసులు జారీ చేయడంతో వారు కలవరపాటుకు గురవుతున్నారు. ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్న ఈ అంశం ఒక్కసారిగా తెరపైకి వచ్చింది. రైతులు ఆందోళన చెందుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం రూ.44.5 కోట్లు విడుదల చేయాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.

ప్రభుత్వానికి నివేదించారు

– శ్రవణ్‌కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి

రుణాల రీ-షెడ్యూల్ విషయంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు రూ.44.5 కోట్లు రుణ మాఫీ కింద విడుదల కావాల్సి ఉంది. నిధులు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా పాలనాధికారి గతంలోనే ప్రభుత్వానికి నివేదించారు. త్వరలోనే విడుదల అవుతాయి. తాజాగా నోటీసులు జారీ చేసిన బ్యాంకు అధికారులతోనూ మేం మాట్లాడాం. మళ్లీ నోటీసులు జారీ చేయరాదని కోరాం.

తొమ్మిది నెలలు ఆగాల్సిందే..!



16 లక్షల లీటర్ల సామర్థ్యం గల సంప్‌హౌస్ నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి) అనుమతి రాలేదని తెలిసింది.

10 కి.మీ. పైప్‌లైన్ పూర్తి

పట్టణంలో ఇంటింటికి తాగునీరు అందించేందుకు 100, 200, 300, 450, 500 ఎంఎం పైప్‌లైన్ ఏర్పాటు చేయాలి. ఈ మేరకు పైప్‌లైన్లను తెప్పించారు. పట్టణంలోని 27 వార్డులలో 99.6 కి.మీ. మేర పైప్‌లైన్‌కు ఇప్పటి వరకు 10 కి.మీ. మేర మాత్రమే వేశారు. తారకరామనగర్, ఆటోనగర్, కొలిగడ్డ ప్రాంతంలో తవ్వకాలు జరిపి పైప్‌లైన్ వేశారు. ఇంకా 88.6 కి.మీ. మేర వేయాల్సి ఉంది. ఆయా వార్డుల్లో పైప్‌లైన్ వేసేందుకు తీసుకువచ్చిన పైపులు అక్కడక్కడ పడి ఉన్నాయి. కేంద్రం జీఎస్టీ అమలు చేయడంతో పైపులపై పన్నుభారం పడనుందని గుత్తేదారు సంస్థ పైపులు తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారు. ఎక్సైజ్ సుంకం, జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని సదరు సంస్థ ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. ప్రస్తుతం 16 లక్షల లీటర్ల సామర్థ్యంగల సంపుహౌస్, సిబ్బంది నివాస గృహ సముదాయం, జనరేటర్ గదిని స్థానిక పంప్‌హౌస్ వద్ద నిర్మిస్తున్నారు. ఇక్కడికి సమీపంలో మంజీరా నది ఉంది. ఆయా పనులకు ఇసుకను వినియోగించేందుకు సదరు సంస్థకు బాన్సువాడ లీజ్‌ను కేటాయించారు. పనులు చేపట్టేందుకు స్థానికంగా ఉన్న ఇసుక కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇసుక కొరత పనుల్లో జాప్యానికి మరో కారణంగా చెప్పవచ్చు.

అన్ని ప్రాంతాలకు నీళ్లు

మిషన్ భగీరథ పూర్తయితే పట్టణంలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు అందుతాయి. పంప్‌హౌస్ వద్ద 16 లక్షల లీటర్ల సామర్థ్యం గల సంప్‌హౌస్ నుంచి ఎత్తైన ప్రదేశం ఖిల్లాపై గల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తారు. అక్కడి నుంచి బుస్సగడ్డ, పిల్లలపార్క్, రషీద్‌కాలనీ, అజయ్‌నగర్, అవారబస్తీ, ఫతేనగర్, ఇందిర కాలనీల్లో గల రక్షిత మంచినీటి ట్యాంకులకు కలుపుతారు. అలా ఇంటింటికి తాగునీరు అందించనున్నారు. 24 గంటల పాటు నీరు అందుతుంది.



పంప్‌హౌస్ వద్ద సిబ్బంది నివాస గృహ సముదాయం పనులు

ప్రస్తుతం పట్టణంలో జంబికుంట, వడ్డెరకాలనీ, ఫతేనగర్, నవాబుపేట, గోల్కొండ, వెంకట్‌రావునగర్, రషీద్‌కాలనీ తదితర ప్రాంతాల్లో నీటిఎద్దడి నెలకొంది. సింగిల్‌ఫేజ్, 5 హెచ్‌పీ మోటార్ల ద్వారా నీరందిస్తున్నారు. ఈ విషయమై మెదక్ మున్సిపల్ ఇంజినీర్ చిరంజీవులు వివరణ కోరగా ఇసుక కొరత, జీఎస్టీ ప్రభావం కారణంగా గుత్తేదారు సంస్థ వారికి పైపులు రావడంలో రెండు నెలల జాప్యం జరిగి పనులు ఆలస్యమయ్యాయన్నారు. ప్రజా ఆరోగ్యశాఖ, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. డిసెంబరు వరకు పైప్‌లైన్ వేసినా నీళ్లు అందించేందుకు మే వరకు సమయం పట్టవచ్చని అన్నారు.

చిత్తశుద్ధి ఉంటే చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న యాదగిరి, తదితరులు

చిన్నశంకరంపేట: ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, ఇసుక, భూదందాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాజకీయ ఐకాస జిల్లా అధ్యక్షులు సడిమెల యాదగిరి, జిల్లా సమన్వయకర్త దూడ యాదేశ్వర్‌లు డిమాండు చేశారు. ఆదివారం చిన్నశంకరంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పెద్దఎత్తున ఇసుక, భూదందాలు కొనసాగుతున్న తీరు ప్రభుత్వానికి కనిపించకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం అన్ని శాఖల ఒప్పంద ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. వివిధ శాఖల్లో ఉద్యోగ ఖాళీలతో సంక్షేమ పథకాలు అమలుకాక ప్రజలు అవస్థలు పడతున్నారని వాపోయారు. పాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. మెదక్ పట్టణంలో కొనసాగుతున్న అక్రమ లేఅవుట్ల ద్వారా ప్రజలు నష్టాల పాలవుతున్నారని, చర్యలు తీసుకోవాల్సిన పురపాలిక అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వాటిపై త్వరలోనే పాలనాధికారి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. సంఘం నాయకులు పి.నర్సింహులు. డబ్బా భిక్షపతి, కె.శర్వారెడ్డి, ఎం.జనార్దన్, బాలమల్లు తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌కు అవార్డు రాష్ట్రానికే గర్వకారణం: భూంరెడ్డి

గజ్వేల్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భారతీయ ఆహార, వ్యవసాయ మండలి 'వ్యవసాయ నాయకత్వ పురస్కారం' ప్రకటించడం రాష్ట్రానికే గర్వకారణమని గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం గజ్వేల్‌లో మాట్లాడుతూ.. స్వయాన ఒక రైతుగా ఇతర రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న పాలనా సంస్కరణలు, సాగు విధానానికి మెచ్చి స్వామినాథన్ కమిటీ ఈ అవార్డు ప్రకటించడం హర్షదాయకమన్నారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలు రైతుల్లో మనోధైర్యాన్ని నింపుతున్నాయన్నారు.

'కిలిమంజారో' అధిరోహించిన యువకుడికి ఘన సన్మానం

చిన్నశంకరంపేట: స్వాతంత్య్ర దినోత్సవం రోజున కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన యువకుడు బస్వరాజ్‌కు ఆదివారం చిన్నశంకరంపేటలో ఘనస్వాగతం లభించింది. తుర్కల మాందాపూర్ గ్రామానికి చెందిన భీమరి మణెమ్మ, రాములు కుమారుడు బస్వరాజ్ కిలిమంజారోను అధిరోహించిన విషయం విదితమే. ఆ తర్వాత తొలిసారిగా శనివారం రాత్రి స్వగ్రామానికి చేరుకోగా ఆయన్ను స్థానిక ఎస్‌ఐ ప్రకాష్‌గౌడ్, తెరాస నాయకులు ఆయన్ను ఆదివారం మండల కేంద్రానికి ఆహ్వానించారు. స్థానిక అమరుల స్థూపం వద్ద ఘనంగా సత్కరించారు. రాష్ట్రంతో పాటు మండలానికి బస్వరాజ్ పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెట్టారని ఎస్‌ఐ, నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా బస్వరాజ్ మాట్లాడుతూ.. ప్రస్తుత అనుభవాలతో భవిష్యత్తులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడమే తన లక్ష్యమని, దానికి శక్తివంచన లేకుండా యత్నిస్తానని చెప్పారు. పోలీసు సిబ్బందితో పాటు తుర్కల మాందాపూర్ సర్పంచి సిద్దాగౌడ్, తెరాస నాయకులు పట్లూరి రాజు, రమేష్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఏదుల్‌మియా, లక్ష్మణ్‌గౌడ్, భీమరి యాదగిరి, లింగంగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్, దశరథం తదితరులు పాల్గొన్నారు.



బస్వరాజ్‌ను సన్మానిస్తున్న తెరాస నాయకులు

సహజ గణపతినే కొలుద్దాం!

- మట్టి ప్రతిమలపై ప్రజల మక్కువ
- పెరుగుతున్న ప్రచారం, పంపిణీ

ఆది పూజలందుకునే వినాయకుడిని కాలుష్యకారకుడిగా మార్చేస్తున్నారు. ఏటా నవరాత్రి ఉత్సవాలకు ఇంటింటా, వీధి వీధినా వెలిగే ఏకదంతుడి విగ్రహాలు పీవోపీ(ప్లాస్టర్ ఆఫ్ పారిస్) వంటి ప్రకృతికి హాని కలిగించే పదార్థాలతో తయారవుతున్నాయి. వీటి నిమజ్జనంతో నీటి వనరులు కలుషితమవుతున్నాయి. ఏటా చెరువుల్లో, నీటికుంటల్లో కలిపే భారీ విగ్రహాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. చిన్నచిన్న మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించి పూజించడమే ఇందుకు ఏకైక పరిష్కారం. ఈ దిశగా జనంలో చైతన్యం వస్తోంది. మెదక్, సిద్దిపేట జిల్లాల్లో పలువురు మట్టి విగ్రహాలు తయారుచేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అలాగే బంక మట్టి, సహజసిద్ధ రంగులతో తీర్చిదిద్దిన బొమ్మలనే మండపాలలో ఉంచుతూ ఆదర్శంగా నిలుస్తున్న తీరుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

– న్యూస్‌టుడే, చేగుంట

భక్త సమాజం.. పర్యావరణ చైతన్యం



గజ్వేల్‌లో మట్టి విగ్రహాలు అందజేస్తున్న రామరాజు(పాతచిత్రం)

గజ్వేల్ అర్బన్: గణనాథుడి విగ్రహాన్ని మట్టితో తయారుచేసి పూజిస్తేనే శుభప్రదమని, పర్యావరణానికి ఎలాంటి హాని కలగదనే ప్రచారం గజ్వేల్‌లో శ్రీరామకోటి భక్తసమాజం ఆధ్వర్యంలో జరుగుతోంది. భక్తసమాజనం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు ఏటా వినాయకచవితిని పురస్కరించుకుని కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో తానే విగ్రహాలను తయారుచేస్తుంటారు. ఎనిమిదేళ్ల క్రితం 20 ప్రతిమలు చేసి పంపిణీ చేశారు. ఏటా ఆ సంఖ్యను పెంచుతూ వచ్చారు. గత సంవత్సరం 1200 విగ్రహాలు చేసి పంచారు. ఈ ఏడాది 1500 వరకు ఉచితంగా అందించడమే తన లక్ష్యమని చెబుతున్నారు. డమే లక్ష్యంగా పెట్టుకున్నారు. పీవోపీ విగ్రహాల వల్ల కలిగే నష్టాలు తెలిపేలా ప్రత్యేకంగా కరపత్రాలు ముద్రించి ప్రజలకు పంచుతున్నారు. రసాయనాలతో చేసిన విగ్రహాలను చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేస్తే.. ఇప్పటికే కోరలు చాచిన కాలుష్యభూతం మరింత ప్రమాదకరంగా మారుతుందని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. యువకులు మండపాలలో మట్టి గణనాథులనే ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించుకోవాలంటూ కోరుతున్నారు.

'సేవా' సంస్థ ఉత్సాహం

గజ్వేల్ అర్బన్: పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలనే పూజించాలంటూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారు గజ్వేల్ పట్టణానికి చెందిన 'సేవా' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దేశబోయిన నర్సింహులు, సభ్యులు. గత ఐదు సంవత్సరాలుగా మూడు వేలకు పైగా మట్టి ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది వెయ్యి బొమ్మలు పంచ



గజ్వేల్‌లో 'సేవా' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

మట్టి గణపతే శ్రేయస్కరం అని గుర్తించారు యువకులు. అటు ఆరోగ్యకరంగాను, ఇటు భక్తి భావంతో ఉండవచ్చని గుర్తించారు. చేగుంటకు చెందిన లంబోదర యూత్ సభ్యులు గత రెండేళ్లుగా పూర్తిగా మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే చేస్తున్నారు. ప్రకృతిహితంగా ఉండే ఈ విగ్రహాల ధర పీవోపీ బొమ్మలతో పోలిస్తే తక్కువగానే ఉంటాయని ప్రచారం చేస్తున్నారు. అలాగే చేగుంటలో గత పదేళ్లుగా ఎక్కడో ఒకచోట యువకులు మట్టి విగ్రహాలను ఏర్పాటుచేస్తున్నారు.

పోటాపోటీగా..

చేగుంటకు చెందిన లయన్స్ క్లబ్, వాసవీ క్లబ్ ప్రతినిధులు ఏటా మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. దాసోజీ వీర బ్రహ్మం, ఆయన కుమారుడు ఆదిత్య కలిసి పండగరోజు తెల్లవారు జాము నుంచి ఈ పంపిణీ ప్రారంభిస్తారు. మట్టిని ఒక రోజు ముందే చెరువులో నుంచి తీసుకొస్తారు. స్థానిక గజ్వేల్ రోడ్డులో ఉన్న వారి దుకాణం ముందు తయారుచేస్తారు. వాటిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తుంటారు. గత 11 సంవత్సరాలుగా ఈ కార్యక్రమంతో భక్తిభావాన్ని చాటుతున్నారు. మెదక్ రోడ్డులోనూ కొందరు ఔత్సాహికులు ఏటా లయన్స్, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తుంటారు. వీరిని చూసి చేగుంట మండలంలోని కొన్ని గ్రామాల్లోనూ మట్టి ప్రతిమలనే పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడుతున్నారు.



చిన్నశంకరంపేట మండలం సూరారంలో గత ఏడాది ఏర్పాటుచేసిన మట్టి ప్రతిమ



చేగుంటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఏడాది ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న ప్రతిమలు



చేగుంటలో ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలు అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



తరాలుగా తయారీ: దాసోజి వీరబ్రహ్మం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, చేగుంట

చాలా సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలు తయారుచేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. మా తాత ముత్తాతల నుంచి ఈ సంప్రదాయం వస్తోంది. ఇందులో ఎంతో తృప్తి ఉంది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఈ సంవత్సరం ఇంకా ఎక్కువగా తయారుచేసి ప్రజలకు పంపిణీ చేస్తాం. మట్టి వినాయకుల వల్లనే భక్తి ఎక్కువగా ఉంటుంది.




అందరూ అందుకోవాలి: అయిత పరంజ్యోతి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు

మా క్లబ్ అధ్వర్యంలో కోరిన వారికి ఉచితంగా గణపతులను అందజేస్తాం. గత కొన్నేళ్లుగా ఇలా చేస్తూ పర్యావరణాన్ని కాపాడేందుకు మా వంతు కృషి చేస్తున్నాం. ప్రజలు మట్టితో తయారుచేసిన గణపతులను ఇళ్లలో పెట్టుకుంటే ఎంతో మంచిది. ఉచితంగా ఇస్తున్నందున అందరూ వినియోగించుకోవాలి.

తూప్రాన్‌లో మూడేళ్లుగా..

తూప్రాన్: పర్యావరణ పరిరక్షణకు తమ వంతుగా కృషి చేస్తున్నారు తూప్రాన్‌లోని శ్రీషిర్డిసాయి సేవా సమితి సభ్యులు. రసాయనాలతో తయారుచేస్తున్న ప్రతిమలతో భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించి మట్టి వినాయకుల పంపిణీ శ్రీకారం చుట్టారు. సమితి సభ్యులు మట్టితో తయారుచేసిన వినాయకులను గత మూడేళ్లుగా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ట్రస్ట్‌లో తయారుచేసి పంచాయతీ కార్యాలయం వద్ద ఇస్తున్నారు. వీటిని తీసుకెళ్లేందుకు తూప్రాన్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వస్తున్నారు. సుమారు వెయ్యి నుంచి 1500 ప్రతిమలు ఇలా అందిస్తున్నారు. వీరి చొరవను అందరూ అభినందిస్తున్నారు.



తూప్రాన్‌లో పంపిణీ చేస్తున్న షిర్డిసాయి సేవా సమితి సభ్యులు



తూప్రాన్‌లో మట్టితో తయారు చేస్తున్న షిర్డిసాయి సమితి సభ్యులు

రామాయంపేటలో..

రామాయంపేట: రామాయంపేటలోని శివకేశవ యూత్ ఆధ్వర్యంలో నాలుగేళ్లుగా మట్టి ప్రతిమనే పూజించారు. ఈ విషయంలో మిగతా వారినీ ప్రోత్సహిస్తున్నారు.

- మట్టి విగ్రహాలనే వాడాలంటూ ఇటీవల ఆర్‌బీఏ(రామాయంపేట బ్యాడ్మింటన్ అసోసియేషన్) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీ చేపట్టారు.
- వెల్దుర్తి మండలంలోని హసాల్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో గత ఐదేళ్లుగా మట్టి గణపతులను విద్యార్థులతోనే తయారుచేయించి ఇళ్లకు తీసుకెళ్లి పూజించుకోవాలని చెబుతున్నారు.

బాగా చేస్తే బహుమతులు

దుబ్బాక: మట్టి వినాయకులనే పూజించాలని కోరుతూ దుబ్బాక నగర పంచాయతీ చేర్వాపూర్ వార్డులో జననీ యూత్ సభ్యులు ప్రతి సంవత్సరం అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. చేర్వాపూర్ వార్డులోని ప్రజలకు గత సంవత్సరం మట్టితో చేసిన బొమ్మలు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే మట్టి వినాయకులను తయారుచేయించి బాగా చేసిన వారికి బహుమతులు అందజేశారు. యూత్ సభ్యులు ఇప్పుడు కూడా ఇదే తరహా కార్యక్రమాలు చేపట్టే సన్నాహకాల్లో ఉన్నారు.



చేర్వాపూర్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న జననీ యూత్ సభ్యులు

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి: మిరుదొడ్డిలో యువభారత్ ఆధ్వర్యంలో ఏటా వినాయక చవితిని కన్నులపండువగా నిర్వహిస్తారు. నవరాత్రి ఉత్సవాలలో ప్రతి రోజూ భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతుగా మట్టి గణనాథుడినే నెలకొల్పుతున్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని.. మండలంలోని మల్లుపల్లి, రుద్రారం, ఖాజీపూర్, కాసులాబాద్, ధర్మారం గ్రామాల్లో సైతం మట్టి విగ్రహాలనే నెలకొల్పుతున్నారు.



మిరుదొడ్డిలో యువభారత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మట్టి ప్రతిమ



చేగుంటలో గత సంవత్సరం లంబోదర యూత్ సభ్యులు ఏర్పాటుచేసిన మట్టి వినాయక విగ్రహం

పీవోపీతో నష్టాలు.. మట్టితో లాభాలు

- మట్టితో తయారుచేసిన విగ్రహాలు త్వరగా నీటిలో కలిసిపోతాయి.
- మట్టి బొమ్మలను చిన్న పరిమాణంలో చేస్తే మరీ మంచిది.
- చెరువు నుంచి బంకమట్టిని తెచ్చి విగ్రహాలు తయారు చేసి.. మళ్లీ చెరువులోనే నిమజ్జనం చేయడంతో చెరువు రీసైకిల్ అవుతుంది.
- పర్యావరణ అనుకూలం. ఎలాంటి కాలుష్యం ఉండదు.
- అదే పీవోపీతో చేసినవి, భారీ విగ్రహాలు కరగాలంటే నెలల నుంచి సంవత్సరాలు పడుతుంది.

రసాయనాలు, రంగుల కారణంగా..

పీవోపీ విగ్రహాలలో వాడే రంగుల్లో భార లోహాలు ఉంటాయి. నీటిలో కలిశాక జీవరాశులపై తీవ్ర ప్రభావం చూపుతాయి.

- జిప్సం నుంచి పీవోపీ తయారవుతుంది. త్వరగా నీళ్లలో కరగదు. ఇది కలిస్తే నీటి కాఠిన్యత పెరుగుతుంది. ఆ నీటిలోని జీవరాశుల మనుగడకు ప్రమాదం. క్రమంగా పశువులు కూడా తాగలేని పరిస్థితి ఎదురవుతుంది.



గజ్వేల్‌లో అమ్మకానికి ఉన్న పీవోపీ విగ్రహాలు



చేగుంటలో తయారుచేస్తున్న మట్టి విగ్రహాలు



పాఠశాలలో మన్నుతో బొమ్మలు తయారుచేస్తున్న బాలికలు

సిద్దిపేటలో ఏటా భారీగా..



న్యూస్‌టుడే, సిద్దిపేట టౌన్

పీవోపీ వద్దు.. మట్టి గణపతే మహాగణపతి అనే సంకల్పంతో సిద్దిపేటలోని అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి పర్యావరణ హితాన్ని కాంక్షిస్తోంది. పీవోపీ విగ్రహాలతో చెరువులు, కుంటల్లో జీవులకు హాని కలుగుతుందని చాటి చెబుతోంది. మాటలతో సరిపెట్టుకోకుండా ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తోంది. సంవత్సరాలుగా వారు చేపడుతున్న ఈ కార్యక్రమం.. ప్రత్యేకతను సంతరించుకుంది.

అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితిలో సుమారు 70 మంది సభ్యులుగా ఉన్నారు. ఇందులో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు సహా పలువురు సభ్యులుగా కొనసాగుతున్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఆరేళ్లుగా మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇలా ఏటా 8 వేల నుంచి 10 వేల వరకు అందిస్తున్నారు. వినాయకచవితి ముందు సిద్దిపేటలోని ఏదైనా ప్రధాన చౌరస్తాలో ఈ కార్యక్రమం జరుపుతారు.

చెరువు మట్టితో తయారీ

ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో చెరువుమట్టితో తయారు చేయించిన విగ్రహాలను ఇళ్లలో ప్రతిష్ఠించేందుకు వీలుగా తెప్పిస్తున్నారు. ప్రత్యేకంగా లారీలో తీసుకొచ్చి సిద్దిపేటలో పంపిణీ చేస్తున్నామని సమితి అధ్యక్షుడు చీకోటి మధుసూదన్ తెలిపారు. సభ్యుల సహకారంతో ఏటా నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నాస్తామని, పట్టణ వాసులతో పాటు వివిధ ప్రాంతాల వారు తీసుకెళ్తున్నారని చెప్పారు. ఈసారి కూడా దాదాపు 8 వేల వరకు విగ్రహాలను పంపిణీ చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు.



అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి(పాతచిత్రం)

నాణ్యత.. నిర్దేశించిన పరిమాణం.. సరసమైన ధర... ఇవేవీ... రైలు ప్రయాణికులకు విక్రయించే ఆహార పదార్థాల్లో కనిపించడం లేదు. కాంట్రాక్టు దక్కించుకున్న సరఫరాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీనికితోడు కొందరు అనధికారికంగా రైళ్లలో ప్రవేశించి నాణ్యతలేని ఆహారాన్ని అందించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రయాణికులకు అనారోగ్యాన్ని మిగులుస్తున్నారు. ఈ అంశంపై 'కాగ్' తప్పు పట్టాక రంగంలోకి దిగిన రైల్వే అధికారులకు అనేక విస్తుపోయే పరిస్థితులు కనిపించాయి.

తినడం కష్టం... తిన్నామా నష్టం!



- రైళ్లలో ఆహారమా మజాకానా
- నాణ్యత లేమి... కల్తీలమయం
- తనిఖీల్లో తేలుతున్న నిజాలు

ఈనాడు - హైదరాబాద్

ఆహార సరఫరా తీరుపై రైల్వే అధికారులు జులై 26 నుంచి ఆగస్టు 16వరకు వివిధ రైల్వే స్టేషన్లు, రైళ్లలో తనిఖీలు చేపట్టారు. దాదాపు వెయ్యి కేసులు నమోదు చేశారు. వీటిలో సగానికి పైగా సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లలోనివే. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆగిన ప్రతి బండినీ పరిశీలించగా ప్రయాణికులు ఎలా దోపిడీకి గురయ్యారో తేలింది. పరిశుభ్రత పాటించకపోవడం, పరిమాణం తక్కువగా ఉండటం, నాణ్యత లేకపోవడం.. పాడైపోవడానికి సిద్ధంగా ఉన్న ఆహారం అందించడం... ఇలా గుత్తేదారులు నిబంధనలు ఉల్లంఘించిన తీరు కళ్లకు కట్టాయి. ఇవన్నీ ఒకెత్తయితే ఎవరుపడితే వారు ఇళ్లలో, కాకా హోటళ్లలో వండిన పదార్థాలను తీసుకువచ్చి అమ్మేస్తున్నారు. అటు అమ్మకం దారులకు, ఇటు గుత్తేదారులకు రూ. లక్షల్లో అధికారులు జరిమానాలు విధించారు.

నిర్లిప్తంగా వ్యవహరిస్తే అంతే..

రైళ్లలో సరఫరా అవుతున్న ఆహారం గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదని కొంతమంది సరిపుచ్చుకుంటారు. రోజూ తింటామా? ప్రయాణం సాఫీగా సాగిపోతే అదే పదివేలు అని భావిస్తుంటారు. సరిగ్గా ఇటువంటి నిర్లిప్త ధోరణే ఇప్పుడు రైళ్లలో భోజనాలు పెట్టేవారికి వరమవుతోంది. నాసిరకం ఆహారం ప్రయాణికులకు అందుతోంది. జులై 25న రాజధాని ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులు ఇటువంటి ఆహారంతో సర్దుకుపోలేదు. హజ్రత్ నిజాముద్దీన్(దిల్లీ) నుంచి బెంగళూరు వెళ్లే ఈ ప్రయాణికులు సికింద్రాబాద్‌లో రైలును గంటసేపు ఆపి ఆందోళనకు దిగారు. అధికారులు రంగంలోకి దిగి సర్దుబాటు చేశారు. ఇటీవల కాచిగూడ రైల్వే స్టేషన్‌లో క్యాంటీన్‌లో కొన్న ఆహారంలో బొద్దింక కనిపించింది. ఈ నేపథ్యంలో ఆహారం ఎలా ఉండాలనేదానిపై అందరిలో చర్చ జరుగుతోంది. దాదాపు 97 పదార్థాలకు స్టేషన్లలో విక్రయించాల్సిన ధర, రైళ్లలో అందించాల్సిన ధరలను రైల్వేబోర్డు నిర్ణయించింది. వాటిలో కొన్నింటి పరిమాణం, ధరలు ఇలా ఉన్నాయి. వీటికి 18 శాతం జీఎస్‌టీ వర్తిస్తుంది.

934
దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 22 రోజుల్లో నమోదైన కేసులు

రూ.7.30లక్షలు
అమ్మకందారులకు విధించిన జరిమానా

రూ.9.04లక్షలు
గుత్తేదారులకు విధించిన జరిమానా

పరిమాణం	క్యాంటీన్‌లో ధర(రూ.లలో)	రైళ్లలో
2 ఇడ్లీలు(60గ్రా),చట్నీ/సాంబారు(40గ్రా)	12.00	14.00
2 మసాలావడలు(60గ్రా), చట్నీ(40గ్రా)	16.00	18.00
లీటరు తాగునీటి సీసా	15.00	15.00
రెండు వడలు(60గ్రా), పెరుగు(100గ్రా)	14.00	16.00
రెండు సమోసాలు(60 గ్రా.), సాస్/చట్నీ	16.00	18.00
టమోటా సూప్(150ఎంఎల్), మిరియాల పొడి	15.00	18.00
వెజ్ బిర్యానీ/పలావు (200గ్రా)	42.00	49.00
200 గ్రాముల వెజ్ ఫ్రైడ్‌రైస్	32.00	37.00

ఫిర్యాదు చేయండి

రైల్వే బోర్డు నిర్ణయించిన ధరలు నాలుగైదేళ్ల క్రితానివి అయినప్పటికీ.. ఆ నిబంధనల ప్రకారమే ఆహారం సరఫరా చేస్తామని ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు ఇప్పుడు పట్టించుకోవడం లేదు. రెట్టింపు ధరలకు అమ్మేస్తున్నారు. ఫిర్యాదులందినా అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ప్రతి ఆహార ప్యాకెట్‌పైనా సరఫరా చేస్తున్న సంస్థ పేరు.. రిజిస్టర్ నంబరు.. ఎన్ని గ్రాములు ఉంది తదితర వివరాలతో పాటు తేదీ ఉండాలి. సరఫరా కాంట్రాక్టు పొందిన సంస్థలు కొంతమంది ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహించగా.. మరికొందరు అనుమతి లేకుండానే విక్రయిస్తున్నారు. ఇలాంటి సమస్యలపై 1800111321, 18004255090 టోల్‌ఫ్రీతోపాటు 138 నంబరుకు ఫిర్యాదు చేయొచ్చని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

పది రోజుల్లోనే కట్టేశారు!


- ఒలిఫెంటా దగ్గర మెట్రో స్టీలు వంతెన పూర్తి
- 271 అడుగుల దూరం స్పాన్ బిగింపు

ఈనాడు, హైదరాబాద్

మెట్రోరైలు పనుల్లో మరో ఇంజినీరింగ్ సవాల్‌ను నిర్మాణ సంస్థ విజయవంతంగా అధిగమించింది. ఒలిఫెంటా రైల్వే వంతెనపై మెట్రో రైలు స్టీలు బ్రిడ్జి శనివారం తెల్లవారుజామున సురక్షితంగా పట్టాలు దాటించి, స్తంభాలపై బిగించారు. నాగోల్ నుంచి మెట్టుగూడ వరకు మెట్రో రెండేళ్ల క్రితమే పూర్తయింది. అయినా సికింద్రాబాద్ వరకు అనుసంధానానికి ఒలిఫెంటా ఆర్వోబీ ప్రధాన అడ్డంకిగా ఉండేది. ఇప్పుడు వంతెన పూర్తవడంతో నవంబరు ఆఖరులో ప్రధాని చేతుల మీదుగా మెట్రో ప్రారంభించేందుకు చేస్తున్న పనులు ఊపందుకున్నాయి.

మెట్రో కారిడార్లలో రైల్వే లైన్లపై నిర్మించిన ఆర్వోబీలకు ఒలిఫెంటా పూర్తి భిన్నం. ఇక్కడ దాదాపు 83 మీటర్ల దూరం మధ్యలో ఎలాంటి మద్దతు లేకుండా ఆర్వోబీ నిర్మించాల్సి వచ్చింది. అందుకే స్టీలు వంతెనను ప్రతిపాదించారు. ఈ స్టీలు వంతెనను ఉత్తరప్రదేశ్ జిల్లా ఘజియాబాద్‌లో తయారు చేయించారు. అనంతరం భాగాలుగా విడదీసి హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. ఇక్కడ ఒలిఫెంటా బ్రిడ్జి సమీపంలోని రైల్వే స్థలంలో కొద్దినెలలుగా విడి భాగాలను కలుపుతూ వంతెన తయారు చేశారు. దీన్ని ఒలిఫెంటా బ్రిడ్జికి అటుఇటు 272 అడుగుల దూరంలో నిర్మించిన స్తంభాలపైకి సురక్షితంగా చేర్చారు. 1,100 టన్నుల బరువు, 57 అడుగుల వెడల్పు, 35 అడుగుల ఎత్తులో ఎలాంటి ప్రమాదాలకూ ఆస్కారం లేకుండా విజయవంతంగా బిగించారు. రైల్వే అనుమతి ఇచ్చిన అర్ధరాత్రి వేళల్లో కొద్ది రోజులుగా జాక్స్, క్రేన్లు, విదేశాల నుంచి ప్రత్యేకంగా దిగుమతి చేసుకున్న రోలర్ల సహాయంతో అడుగు అడుగు జరుపుతూ శనివారం ప్రక్రియను పూర్తి చేశారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్తగా ఆ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

272 అడుగులు	స్పాన్ పొడవు (ప్రధాన వంతెన)
60 అడుగులు	రహదారి నుంచి ఎత్తు
42 అడుగులు	రైలు ట్రాక్ నుంచి ఎత్తు
656 అడుగులు	స్టీలు వంతెన పొడవు
100 టన్నులు	తోసే జాక్ సామర్థ్యం
400 టన్నులు	పైకి ఎత్తే లిఫ్టింగ్ సామర్థ్యం



మెట్రో స్టీలు వంతెన కిందుగా వెళ్తున్న రైలు

సరికొత్త రికార్డు - ఎన్వీఎస్‌రెడ్డి, ఎండీ, హెచ్‌ఎంఆర్

స్టీలు వంతెనలను నదులు, కొండల్లో నిర్మిస్తుంటారు. అక్కడ జన సంచారం ఉండదు కాబట్టి నిర్మాణం సులువే. రద్దీగా ఉండే సికింద్రాబాద్ వంటి చోట్ల ఎంతో క్లిష్టం. అయినా 10 రోజుల్లోనే పూర్తి చేయడం సరికొత్త రికార్డు. మరో 15 రోజుల్లో స్టీలు వంతెనను వయడక్ట్‌తో కలిపి ట్రాక్ పనులు పూర్తిచేస్తాం.

నెల రోజుల్లో గుర్తింపు కబురు?!

- వర్సిటీల్లో ముగిసిన న్యాక్‌బృందాల పర్యటన
- సానుకూలంగా సాగిన పరిశీలన
- మంచి గ్రేడ్ వస్తుందంటున్న వీసీలు



జేఎన్‌టీయూహెచ్‌లో పర్యటిస్తున్న న్యాక్ బృందం

ఈనాడు, హైదరాబాద్: జేఎన్‌టీయూహెచ్, ఉస్మానియా విశ్వవిద్యాలయాలకు ఎట్టకేలకు న్యాక్ గుర్తింపు దక్కనుంది. గత కొన్నేళ్లుగా ఈ రెండు వర్సిటీలకు న్యాక్ గుర్తింపు లేని విషయం విదితమే. కారణాలు ఏమైనా ఈ విశ్వవిద్యాలయాలకు న్యాక్ గుర్తింపు లేకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ వర్సిటీలకు ఇన్నేళ్లపాటు గుర్తింపు లేకుండా సాగడం పలు విమర్శలకు దారితీసింది. వర్సిటీతోపాటు విద్యార్థులు ఆర్థికంగా బాగా నష్టపోయారు. 2004లో జేఎన్‌టీయూకి న్యాక్(నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్)ఏ గ్రేడ్ దక్కింది. ఆ తర్వాత 2008లో ఈ వర్సిటీ నాలుగ్గా విడిపోయింది. ఒకటి జేఎన్‌టీయూహెచ్‌గా ఆవిర్భవించింది. 2004లో దక్కిన గుర్తింపు 2009లో పూర్తిఅయింది. వర్సిటీ కొత్తగా ఆవిర్భవించిన నేపథ్యంలో మళ్లీ న్యాక్ గుర్తింపు కొత్తగా పొందాల్సి వచ్చింది. అప్పటి నుంచి గుర్తింపు పొందేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. వీసీగా ఎ.వేణుగోపాల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గుర్తింపుపై మళ్లీ దృష్టిపెట్టారు. ఆయావిభాగాల అధికారులను అప్రమత్తం చేశారు. వర్సిటీలో మౌలిక వసతులు కల్పించారు. వీటితోపాటు సీబీసీఎస్, క్రెడిట్స్ విధానాలను అమలులోకి తెచ్చారు. సెమిస్టర్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బయోమెట్రిక్ హాజరును ఉద్యోగులకు అమల్లోకి తెచ్చారు. ఇవన్నీ గుర్తింపు పొందేందుకు కలిసొచ్చే అంశాలే. ఇదేతీరులో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి గుర్తింపు పొందేందుకు పలు అంశాలు దోహదం చేస్తున్నాయి. ఓయూ వీసీగా బాధ్యతలు చేపట్టిన ఎస్.రామచంద్రం.. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు చాలా కసరత్తు చేశారు. శతాబ్ది ప్రారంభోత్సవాల నాటికి ఈ గుర్తింపు సాధించాలని ఎంతో ప్రయత్నం చేశారు. ఈయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత తక్కువకాలంలోనే ఈ ప్రారంభోత్సవాలు రావడంతో 'గుర్తింపు' సాధ్యంకాలేదు.

ప్రశాంతంగా మూడురోజుల పర్యటన

ఉస్మానియా, జేఎన్‌టీయూహెచ్‌ల్లో న్యాక్ బృందాలు ఈనెల 17 నుంచి మూడు రోజులపాటు విస్తృతంగా పర్యటించాయి. 17వ తేదీ ఉదయం నుంచి ప్రారంభమైన ఈ బృందాల పరిశీలన శనివారం సాయంత్రం వరకు అదే జోరుగా సాగింది. ఈ మూడు రోజుల్లో ఆయా విభాగాలను న్యాక్ బృంద సభ్యులు నిశితంగా పరిశీలించారు. జేఎన్‌టీయూహెచ్‌లో న్యాక్ బృందంలో ఉన్న ఆరుగురు సభ్యులు, ఉస్మానియాలో తొమ్మిది మంది సభ్యులున్నారు. వీరంతా పలు బృందాలుగా విడిపోయి వర్సిటీల్లోని దాదాపు అన్ని విభాగాలను సందర్శించారు. ఆయా విభాగాలు ఎంతకాలం నుంచి వర్సిటీల్లో ఉన్నాయో ఆరా తీశారు. వాటి బడ్జెట్ వివరాలు, చేస్తున్న కార్యకలాపాలు తదితరాల గురించి ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి వసతులను నేరుగా వీక్షించారు. పర్యటన ప్రారంభం నుంచి చివరి వరకు ప్రతి సంఘటనను సంబంధించి చిత్రాలు, వీడియోలను తీయించారు. మూడు రోజుల న్యాక్ బృందాల పర్యటన అంతా ప్రశాంతంగా సాగింది.

గ్రేడ్‌పై వీడని ఉత్కంఠ..

వర్సిటీల వీసీలు, అధికారులు న్యాక్ నుంచి మంచి గ్రేడ్ వస్తుందని ఆశిస్తున్నారు. ఈ గుర్తింపు నెల రోజుల్లోనే రావచ్చని పేర్కొన్నారు. న్యాక్‌లో ఎ, ఎప్లస్, ఎప్లస్‌ప్లస్ గ్రేడుల్లో ఏది దక్కుతుందో వేచిచూడాల్సిందే. ప్రస్తుతం వర్సిటీల్లోని పరిస్థితుల రీత్యా రెండు వర్సిటీలకు 'ఏ లేదా ఏ ప్లస్' గ్రేడులే దక్కవచ్చని విద్యారంగ నిపుణులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ రెండు వర్సిటీల్లో చాలా దీర్ఘకాలిక సమస్యలున్నాయని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా వీటిపై అవి దృష్టిపెట్టలేకపోయాయని వారు పేర్కొన్నారు. ఇదిఒక్కటే మంచి గ్రేడ్‌లు దక్కేందుకు ప్రతికూల అంశమైందన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు మాత్రం గ్రేడు ఏది వస్తుందనే ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

సానుకూల అంశాలే ఎక్కువ..

జేఎన్‌టీయూహెచ్, ఉస్మానియా విశ్వవిద్యాలయాలకు న్యాక్ గుర్తింపు దక్కే తరుణం ఆసన్నమైంది. వీటిల్లో చాలా సమస్యలకు పరిష్కారం లభించింది. నిధుల లోటు కారణంగా దీర్ఘకాలిక సమస్యలు మాత్రం అలాగే ఉండిపోయాయి. న్యాక్ బృందం వచ్చేలోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఉస్మానియా అధికారులు ప్రయత్నించినా నిధుల సమస్య వెంటాడింది. జీతాలు సకాలంలో ఇవ్వడానికే ఇబ్బందిపడిన పరిస్థితి నుంచి గట్టెక్కినా.. అభివృద్ధి పనులకు సమృద్ధిగా నిధులు లేవనే చెప్పాలి. ప్రభుత్వం ప్రకటించిన రూ. 200 కోట్లులో రూ.50 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. మిగతా నిధులు వచ్చిఉంటే వర్సిటీలో మరిన్ని పనులు పూర్తయ్యేవి. శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో వేసిన రహదారులు, భవనాలకు రంగులు వంటి పలు కార్యక్రమాలు న్యాక్ గుర్తింపు పొందేందుకు కలిసొచ్చాయనే చెప్పాలి. వసతిగృహాలు మెరుగుపడ్డాయి. రహదారులు, భవనాలు ఆకర్షణీయంగా రూపుదిద్దుకున్నాయి.


తిరుమలగిరి ఒకప్పటి జైలు భవంతి విహంగ వీక్షణం

నాటి జైలు..

చూసేందుకు ఏదీ వీలు?

- విశిష్ట భవన సముదాయం సందర్శనకు అనుమతివ్వని రక్షణ శాఖ
- అండమాన్ కారాగారాన్ని పోలి ఉండే శైలి
- కంటోన్మెంట్ తిరుమలగిరిలో సైనిక శిక్షణా భవంతి

అల్వాల్, న్యూస్‌టుడే

అదో అద్భుత కట్టడం... అలనాడు క్రమశిక్షణ తప్పిన సైనికులను సన్మార్గంలో పెట్టేందుకు ఉపయోగపడిన భవనం... చారిత్రక, కళాత్మక వారసత్వ కట్టడాల్లో ఒకటిగా వెలుగొందుతున్న ఆ భవనమే తిరుమలగిరి జైలు. ఒకప్పుడు ఖైదీల్లో సత్ప్రవర్తనను పెంపొందించేందుకు ఉపయోగించిన ఈ జైలు ప్రస్తుతం సైన్యం శిక్షణ యూనిట్‌గా ఉపయోగపడుతోంది. అలనాటి జ్ఞాపకాలకు మూగసాక్షిగా ఉంది. ఇంతటి విశిష్టతను కలిగిన ఈ జైలు సందర్శనపై ప్రతిష్టంభన మాత్రం నెలకొంది. ఒకప్పుడు ప్రత్యేక సందర్భాల్లో జైలు సందర్శనకు అనుమతి ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత సైన్యం నిషేధాజ్ఞల నేపథ్యంలో సందర్శనను నిలిపి వేశారు. కనీసం స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవం రోజుల్లోనైనా సందర్శనకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా కేంద్ర రక్షణ శాఖ స్పందించడం లేదు.

'కాలాపానీ' క్రూరత్వం ఇక్కడ..

'కాలాపానీ' అనగానే అండమాన్ దీవుల్లోని జైలులో బ్రిటిష్ కాలంలో స్వాతంత్ర్య సమరయోధుల ధీరగాథలు... కఠినంగా, క్రూరంగా, పాశవికంగా వ్యవహరించిన అంశాలు గుర్తుకు వస్తాయి. ఆ జైలును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రదర్శనశాలగా ప్రకటించింది. అలాంటి జైలే మన హైదరాబాద్‌లో ఉంది. ఈ జైలులో బ్రిటిష్ సైన్యంలో తప్పులు చేసిన వారిని ఉంచేవారు. కొందరిని ఉరికూడా తీశారు. 1858లోనే దీన్ని నిర్మించారు. ఈ జైలును చూసే అండమాన్ దీవుల్లో కాలపానీని 1906లో నిర్మించినట్లు చెబుతారు. ఈ జైలకు అప్పట్లో బ్రిటిష్ వారు రూ.4.71 లక్షలు వ్యయం చేసినట్లు రికార్డులు ఉన్నాయి.

చెక్కతో మెట్లు



మొత్తం నాలుగు దిక్కుల్లో 128 మందిని బందించేందుకు వీలుగా గదులు ఉన్నాయి. ఇందులో 75 చీకటి గదులు(సెల్) ఉన్నాయి. ప్రతి గదికి ప్రత్యేకమైన చిన్న రంధ్రం ఉంటుంది. ఇందులో నుంచి ఖైదీ బయటకు చూస్తే ఎదురుగా ఉన్న వారు మాత్రమే కనిపిస్తారు. గది మొత్తం చీకటిగా ఉంటుంది. నాలుగు దిక్కులను కలిపే మధ్య భాగాన్ని రెండు అంతస్తులకే పరిమితం చేయకుడా మరింత ఎత్తుగా నిర్మించారు. చెక్కతో నిర్మించిన మెట్లు ఉన్నాయి.


ఖైదీలను బంధించిన గదులు

ఉరి తప్పితే.. బావిలో!

మధ్యభాగంలో బయటికి కోటగా కనిపించే భాగమే ఖైదీలను ఉరితీసే ప్రాంతం. 40 అడుగుల కంటే ఎత్తులో ఉరి వేస్తారు. ఏకారణం చేతనైనా ఉరితప్పినా నేలపై వ్యక్తి పడే ప్రాంతంలో ఇనుపరాడ్లతో ఏర్పాటు చేసిన చిన్న బావి ఉంటుంది. ప్రస్తుతం దానిని మూసివేశారు.

'పచ్చీస్' ఆట ఆకారం

తిరుమలగిరి చౌరస్తాలో నిలబడి చూస్తే కోటను తలపించేలా కనబడే కట్టడమే తిరుమలగిరి జైలు. 20,344 గజాల్లో రెండు అంతస్తుల్లో ఉంటుంది. తూర్పు. పడమర, దక్షిణం, ఉత్తర దిక్కుల్లో నాలుగు వైపులా సమానంగా ఒకే.. ఆకృతిలో కట్టడాలను నిర్మించారు. తెల్లని రాతిని కట్టడానికి ఉపయోగించారు. ఆకాశంలో నుంచి చూస్తే 'పచ్చీస్' ఆట ఆకారంలో కనిపిస్తోంది.

ఇష్టదైవం.. ప్రార్థన


నాడు బ్రిటిష్ అధికారులు ఉరిశిక్ష అమలు చేసే సమయంలో మాత్రం ఇష్టదైవాన్ని ప్రార్థించుకొనే అవకాశం కల్పించే వారు. ఓ గదిలో ఇష్టదైవాల చిత్రాలు, మత గ్రంథాలు ఉన్నాయి. మొత్తం 500 మందికి పైన ఉరివేసినట్లు చెబుతారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో కొందరిని బందీగా ఉంచారు. 1984లో పంజాబ్‌లో 'ఆపరేషన్ బ్లూస్టార్' సమయంలో సైనికుల ఆధీనంలోకి వచ్చిన ఖైదీలను కూడా ఈ తిరుమలగిరి జైలులోనే బంధించారు.

వారసత్వ సంపద అవార్డు

1994 వరకు జైలును వినియోగించారు. ఆ తర్వాత టెరిటోరియల్ ఆర్మీ-125 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ శిక్షణ సంస్థ కొనసాగుతోంది. జైలు మధ్యభాగంలోని కోటపై నిత్యం ఎగిరే జాతీయ జెండాను సాయంత్రం కిందికి దించేందుకు, ఉదయం జెండా ఎగురవేసేందుకు ప్రతి రోజూ రెండు సార్లు పైకి సైనికులు ఎక్కుతారు. ఇక్కడినుంచి సైనిక ఆసుపత్రికి సొరంగం ఉంది. ప్రస్తుతం వినియోగంలో లేదు. 1997లో 'ఇంటాక్ సంస్థ' నుంచి వారసత్వ సంపద అవార్డు లభించింది.


అనుమతివ్వాలంటూ డిమాండ్

తిరుమలగిరి జైలును కనీసం ప్రత్యేక సందర్భాల్లోనైనా సందర్శించడానికి అనుమతి కోరుతూ అనేక మంది సికింద్రాబాద్ రక్షణ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారు. వీరిలో అధిక శాతం పాఠశాల విద్యార్థులు, పర్యాటకులు ఉన్నారు. కానీ అక్కడి అధికారులు మాత్రం వారి విన్నపాన్ని తిరస్కరిస్తున్నారు. గడిచిన ఆరు సంవత్సరాల నుంచి కంటోన్మెంట్‌లో అమలవుతున్న నిషేదాజ్ఞల నేపథ్యంలో జైలు సందర్శనకు అనుమతి ఇవ్వడం లేదని చెబుతున్నారు. జైలు నిర్వహణ సైనిక అధికారులనే సంప్రదించి అనుమతి కోరవచ్చని తెలిపారు. మ్యూజియంగా మార్చాలంటే మాత్రం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రక్షణ కార్యాలయం అధికారి వివరించారు.


ఉరి తీసిన ప్రాంతం

- రూ.5 కోట్లు — కొత్త సీటీ స్కాన్
- రూ.75 లక్షలు — డిజిటల్ ఎక్స్‌రే విభాగం
- రూ.26 లక్షలు — విభాగం సుందరీకరణకు

రేడియాలజీ విభాగంలో సమకూరిన యంత్రాలు



ఒక్కొక్కటిగా కార్పొరేట్ సదుపాయాలను సమకూర్చుకుంటున్న గాంధీ ఆసుపత్రికి మరో విభాగం తోడు కానుంది. ఇప్పటికే శీతలీకరణతో కూడిన అత్యాధునిక సదుపాయాలతో 65 పడకల ఐసీయూ వార్డుకు శ్రీకారం చుట్టిన పాలన యంత్రాంగం అదే తరహాలో వైద్యపరీక్షలు అందించేందుకు అవసరమైన రేడియాలజీ విభాగాన్ని కూడా సుందరీకరించింది. అదనంగా సీటీ స్కాన్, డిజిటల్ ఎక్స్‌రే విభాగాన్ని ఏర్పాటు చేశారు. రూ.5.75 కోట్లతో ఈ యంత్రాలను కొనుగోలు చేశారు. మొన్నటి వరకు అరకొర వసతులు, అస్తవ్యస్త పరిస్థితుల నడుమ ఉన్న ఆ విభాగం ప్రస్తుతం ఆధునికంగా దర్శనమిస్తోంది. కొత్త ఐసీయూ ప్రారంభం సమయంలోనే ఈ విభాగాన్ని గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు.

రేడియాలజీ కొలువు.. పడిగాపులకు సెలవు!

- 'గాంధీ'లో ఆధునికీకరణ సంతరించుకున్న విభాగం
- కొత్తగా సీటీ స్కాన్, డిజిటల్ ఎక్స్‌రే యంత్రాలు

న్యూస్‌టుడే, గాంధీ ఆసుపత్రి

గాంధీ ఆసుపత్రిలో ప్రస్తుతం సీటీ స్కాన్ వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే సాధారణ రోగులకు రెండు వారాల నుంచి రెండు నెలల వరకు సమయం పడుతోంది. ఆసుపత్రికి వచ్చిన అత్యవసర రోగులతోపాటు, ఇన్‌పేషెంట్లుగా చేరే వారికి ఈ పరీక్షలకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. వీరే కాకుండా బయటి నుంచి కూడా రోగులు ఈ పరీక్షల కోసం వస్తుంటారు. ఎందుకంటే బయట ఉన్న డయాగ్నస్టిక్స్ కేంద్రాల్లో సీటీ స్కాన్‌కు రూ.6 వేల నుంచి రూ.7 వేల వరకు వసూలు చేస్తుంటారు. గాంధీ ఆసుపత్రిలో అయితే రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు మాత్రమే తీసుకుంటారు. ఆసుపత్రిలో చేరిన రోగికి ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తే ఉచితంగా, ఒక వేళ తెల్లరేషన్ కార్డు ఉంటే రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వాస్తవానికి సీటీ స్కాన్ పరీక్షలు రోజుకు కేవలం 20 నుంచి 30 వరకు మాత్రమే చేసే వెసులుబాటు ఉంది. ఆసుపత్రిలో చేరిన అత్యవసర రోగులతోపాటు, బయటి అత్యవసర రోగులు కూడా అప్పుడప్పుడు వస్తున్న క్రమంలో ఒక్కోసారి నలభై మంది వరకు పరీక్షలు నిర్వహించక తప్పని పరిస్థితులు ఎదురవుతుంటాయి. 'గాంధీ'లో పదేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఈ సీటీ స్కాన్ తరుచూ మరమ్మతులకు గురవుతోంది. అటువంటి సమయంలో అత్యవసర రోగులను ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇదివరకున్న సీటీ స్కాన్‌కు అదనంగా ఇంకోటి అందుబాటులోకి రావడంతో ఇకనుంచి ఆసుపత్రి రోగుల తోపాటు బయటి రోగులకు రోజుకు ఎంతలేదన్నా కనీసం అరవైకి పైగా రోగులకు స్కానింగ్ చేసే అవకాశాలున్నాయి. ఈ అవకాశం అందుబాటులోకి వస్తున్నందున బయటి రోగులకు చేసే స్కానింగ్‌ల ద్వారా ఆసుపత్రికి ఆదాయం లభించే అవకాశంతోపాటు ఇంతకుముందులా రోగులు నెలల తరబడి నిరీక్షించే అవకాశాలుండవని ఆసుపత్రి పాలనాయంత్రాంగం అభిప్రాయపడుతోంది.


నూతన హంగులతో డిజిటల్ ఎక్స్‌రే విభాగం

ఆధునిక సదుపాయాలు, యంత్రాలు

– శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్, గాంధీ ఆసుపత్రి

గాంధీ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నాం. తాజాగా అత్యవసర విభాగంలో 65 పడకలతో ఏర్పాటు చేసిన అధునాతన ఐసీయూ వార్డు తరహాలోనే రేడియాలజీ విభాగాన్ని కూడా ఆధునికీకరిస్తున్నాం. తదనుగుణంగా సదుపాయాలు, యంత్రాలు, సౌకర్యాలను కల్పించుకున్నాం.

TENTH English

PREPOSITIONS

It goes without saying that language is the dress of thought. As such, we express our feelings and thoughts through words. The words we use in a sentence need to be precise, accurate and forceful. So to say, prepositions are such forceful, nay powerful words which govern the entire sentence. Therefore, a thorough practice of using correct prepositions is needed for the learner.

ప్రతిభ

Nithin is fond *of* eating..

A Preposition is a word such as in, on, at or beside that is used before a noun or a noun phrase or a pronoun to show a link with another word or phrase.

★ Study the prepositions under lined in the following sentences:

1. Vaccination protects us from many diseases.
2. A man is known by the company the keeps.
3. Foundation of a house lies below the ground level.
4. Srinidhi has no appetite for sweets.

The words from, by, below and for are prepositions.

Kinds Of Prepositions

Prepositions have different functions: to indicate time, place, movement, direction, means, manner, purpose, source, concession, etc.

Examples: 1. The train arrived on time. (Time)
2. I met Sahithi at the theatre. (Place)
3. Shirisha went to the market for fruits. (Purpose)
4. Rishita drove along the main road in a hurry. (Direction)

A. Simple Prepositions: in ★ on ★ at ★ to ★ for ★ from ★ of ★ off out ★ by ★ till ★ with ★ through, etc.

Study the following sentences and observe the prepositions used in each sentence and note the function of the prepositions given in the brackets.

1. Vaishnavi waited for the doctor till he returned. (Time)
2. Naveen left Boath for Dubai. (Place)
3. Inspite of the hurdles, Kavya succeeded in her efforts. (Concession)

B. Compound Prepositions

about ★ above ★ across ★ along ★ amidst ★ among ★ around ★ before ★ behind ★ below ★ beneath ★ beside ★ between ★ beyond ★ inside ★ out side ★ within ★ with out

Examples: 1. A narrow path ran in between the two houses.
2. The moon moves around the Earth.
3. Inside the box was a diamond studded watch.
4. I cannot allow the work to continue beyond the end of December.

Exercise - 1

✪ *Fill in the blanks with suitable Simple Prepositions.*

1. Nithin is fond .... eating sweets.
2. English is quite different .... Telugu.
3. Malavika fell ... her bicycle and broke her leg.
4. Ashwini drove her car .... the side gate.
5. I'll return your book .... a week.

Exercise - 2

✪ *Fill in the blanks with suitable Compound prepositions.*

1. Apple and banana are .... the most popular fruits.
2. Moiz usually sits .... Saikumar in the class.
3. There is something special .... our Headmaster.
4. A new bridge is being built .... the river.
5. She looks nice .... make-up.

C. Compound Prepositional Phrases

Compound Prepositional Phrases consist of two or more words, such as due to, because of, together with, etc.

Examples:

1. The rowdy was arrested according to IPC 420.
2. I cannot see the film because a tall man is sitting infront of me.
3. Vijayendra Prasad goes to school along with Vamsi Krishna daily.
4. Ring the alarm bell in case of emergency.

✪ *Study the following compound Prepositional Phrases and note the meanings given to each of them*

Comp.Prep.Phrases	Meanings
along with	together with
on account of	because of
by means of	through the agency of
apart from	separate from
ahead of	earlier than something/ somebody
in front of	located before
in place of	as a substitute for
inspite of	disregarding the difficulty
in case of	in the event of
by way of	via
due to	on account of
for the sake of	for the good of
in addition to	added to
in accordance with	in agreement with

Examples: The thief entered the house by means of a broken window.

2. Shruthi attends special classes on Sundays in addition to regular practice.
3. We postponed our trip to Ramoji Film City due to bad weather.
4. Inspite of being rich, my neighbour is not happy.

Exercise - 3

✪ *Fill in each blank with the correct Compound Prepositional Phrases from those given under each sentence.*

1. .... his injury, Umesh will play in Sunday's match.
   a) Due to b) For the sake of c) In spite of
2. He sent me some flowers .... an apology.
   a) by way of b) in case of c) apart from
3. Is there parking space .... the hotel?
   a) ahead of b) in front of c) along with
4. She lost her way when she went into the jungle .... firewood.
   a) for the sake of b) in addition to
   c) in search of

Answers

Ex-1: 1) of 2) from 3) off 4) through 5) in
Ex-2: 1) among 2) beside 3) about 4) across 5) without
Ex-3: 1-c 2-a 3-b 4-c.



రచయిత
డి.నారాయణ,
విషయ నిపుణులు

జనరల్ స్టడీస్

ఫిజిక్స్

గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?



రచయిత
డి. అనంత రామకృష్ణ
విషయ నిపుణులు

1. ఒక వాహనం తన ప్రయాణ దూరంలోని మూడు సమ దూరాలను వరుసగా 80, 60, 30 కి.మీ. / గంట వేగంతో ప్రయాణిస్తే దాని సగటు వేగం ఎంత? (కి.మీ./గంటల్లో)
1) 60 2) 50 3) 48 4) 24

2. ఖగోళశాస్త్రంలో 'పార్‌సెక్' దేనికి ప్రమాణం?
1) దూరం 2) కాలం 3) వేగం 4) పౌనఃపున్యం

3. ట్రాన్స్‌ఫార్మర్ మార్చలేని AC విద్యుత్‌కి సంబంధించిన అంశం?
1) వోల్టేజీ 2) కరెంట్ 3) పౌనఃపున్యం 4) పైవన్నీ

4. భూస్థావర (జియోస్టేషనరీ) ఉపగ్రహం భూమి కేంద్రం నుంచి సుమారు ఎంత ఎత్తులో ఉంటుంది?
1) 36000 కి.మీ. 2) 6,400 కి.మీ.
3) 21,000 కి.మీ. 4) 42,400 కి.మీ.

5. రేడియో రిసీవర్లలో ఉపయోగించే వలయం ఏది?
1) శుద్ధ నిరోధ వలయం 2) LC - ట్యాంక్ వలయం
3) శుద్ధ ప్రేరక వలయం
4) శుద్ధ కెపాసిటర్ వలయం

6. టెఫ్లాన్ పూత పూసిన లోహ పరికరాలను ఉపయోగించి అధిక వోల్టేజీ విద్యుత్ ప్రసారాలను నిలిపివేయకుండానే వాటిని తీసుకుని వెళ్లే తీగలను ముట్టుకుంటారు. ఎందుకంటే టెఫ్లాన్ ఒక...
1) విద్యుత్ బంధకం 2) అర్ధ వాహకం
3) విద్యుత్ వాహకం 4) అతివాహకం

7. గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?
1) పీడనం 2) ఆర్ద్రత
3) గాలి (పవన) వేగం 4) ఉష్ణోగ్రత

8. ప్రతిపాదన **(A):** పాలీవినైల్ క్లోరైడ్‌తో తయారైన రెయిన్ కోట్లను వర్షం నీరు తడపదు.
కారణం (R): పాలీవినైల్ క్లోరైడ్, నీటి మధ్య స్పర్శ కోణం 90° కంటే ఎక్కువ.
1) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ.
2) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ కాదు.
3) A, R రెండూ సరైనవి కావు.
4) A సరైంది. కానీ, R సరైంది కాదు.

9. శక్తి నిత్యత్వ నియమానికి ప్రతిరూపం -
1) లెంజ్ నియమం
2) ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం
3) కిర్కాఫ్ రెండో నియమం 4) పైవన్నీ

10. శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు ఘన పరిమాణం శూన్యం అవుతుంది.
2) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు పీడనం శూన్యం అవుతుంది.
3) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను పొందడం అసాధ్యం.
4) పైవన్నీ సరైనవే

11. కేంద్రక బలాలు....
1) ఆకర్షణ బలాలు 2) స్వల్ప అవధి బలాలు
3) అత్యంత బలమైన బలాలు 4) పైవన్నీ

12. రాకెట్ ఏ సూత్రం ఆధారంగా పని చేస్తుంది?
1) ద్రవ్యరాశి నిత్యత్వ నియమం
2) శక్తి నిత్యత్వ నియమం
3) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం 4) పైవన్నీ

13. ఉష్ణశక్తిని విద్యుత్‌శక్తిగా మార్చేది ఏది?
1) థర్మోకపుల్ 2) ఎలక్ట్రిక్ హీటర్
3) ఎలక్ట్రిక్ బల్బు 4) ఫొటో సెల్

14. స్వేచ్ఛగా కిందపడే వస్తువు...
1) మొత్తం యాంత్రిక శక్తి స్థిరం
2) స్థితిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
3) గతిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
4) 1, 3

15. ఎత్తయిన ప్రదేశం (విమానం) నుంచి చూస్తే ఇంద్రధనస్సు ఏ ఆకారంలో కనిపిస్తుంది?
1) అర్ధ వృత్తం 2) వృత్తం
3) పరావలయం 4) ఏదీకాదు

16. 40°C వద్ద ఉన్న 500 మి.లీ. నీటిని అంతే పరిమాణంలో, 70°C వద్ద ఉన్న నీటికి కలిపితే ఫలిత ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) 110° C 2) 55°C 3) 40°C 4) 65°C

17. ఒక వ్యక్తికి సరైన దృష్టి కోసం డాక్టర్ +2D కటకం వాడమని సలహా ఇచ్చారు. అది ఏ రకమైన కటకం? దాని నాభ్యాంతరం ఎంత?
1) కుంభాకార, 100 సెం.మీ.
2) పుటాకార, 10 సెం.మీ.
3) కుంభాకార, 50 సెం.మీ.
4) పుటాకార, 50 సెం.మీ.

18. కాంతి విరళ యానకం నుంచి సాంద్రతర యానకంలోకి ప్రసరిస్తే, దాని తరంగదైర్ఘ్యం (λ), పౌనఃపున్యం (υ) విలువలు ఏ విధంగా ఉంటాయి?
1) λ, υ రెండూ పెరుగుతాయి
2) λ పెరుగుతుంది, υ స్థిరం
3) λ తగ్గుతుంది, υ స్థిరం
4) λ, υ రెండూ తగ్గుతాయి

19. వస్తువు గతిజ శక్తి వేటిపై ఆధారపడుతుంది?
1) ద్రవ్యరాశి, ఎత్తు 2) వేగం, కాలం
3) ఎత్తు, త్వరణం 4) ద్రవ్యరాశి, వేగం

20. సమ వేగంతో వెళ్లే వస్తువు ....
1) చలన దిశ స్థిరం, వడి అస్థిరం
2) వడి స్థిరం, చలన దిశ అస్థిరం
3) వడి, చలన దిశ రెండూ అస్థిరం
4) వడి, చలన దిశ రెండూ స్థిరం

21. మానవుడి గుండె సగటున నిమిషానికి 75 సార్లు కొట్టుకుంటుంది. అయితే దాని స్పందన పౌనఃపున్యం ఎంత? (హెర్ట్జ్‌లలో)
1) 1.25 2) 3.25 3) 4.25 4) 2.25

22. R నిరోధం ఉన్న n నిరోధాలను సమాంతరంగా కలిపితే, ఫలిత నిరోధం...
1) nR 2) n^2 R 3) $\frac{R}{n^2}$ 4) $\frac{R}{n}$

23. వర్షాకాలంలో రోడ్లపై నూనె పొరలు రంగుల్లో కనిపించడానికి కారణం?
1) ధ్రువణం 2) వ్యతికరణం
3) పరిక్షేపణం 4) విక్షేపణం

24. పౌనఃపున్య మాడ్యులేషన్‌లో (FM) వాహక తరంగం పౌనఃపున్యం దేనికి అనుగుణంగా మారుతుంది?
1) సంకేత తరంగ తక్షణ పౌనఃపున్యం
2) సంకేత తరంగ తక్షణ దశ
3) సంకేత తరంగ తక్షణ కంపన పరిమితి
4) సంకేత తరంగ తక్షణ వేగం

25. నక్షత్రం నుంచి వెలువడే కాంతి క్రమంగా ఎరుపు రంగుకి మారితే, అది దేన్ని సూచిస్తుంది?
1) నక్షత్రం భూమి వైపు రావడాన్ని
2) నక్షత్రం విరామ స్థితిలో ఉండటాన్ని
3) నక్షత్రం భూమికి దూరంగా వెళ్లడాన్ని
4) నక్షత్రం ఉష్ణోగ్రత క్రమంగా తగ్గడాన్ని

జవాబులు

1-3	5-2	9-4	13-1	17-3	21-1	25-3
2-1	6-1	10-4	14-4	18-3	22-4	
3-3	7-1	11-4	15-2	19-4	23-2	
4-4	8-1	12-3	16-2	20-4	24-1	

కరెంట్ అఫైర్స్

ప్రతిభ



క్రీడలు టెస్ట్ సిరీస్ నెగ్గిన భారత్ **ఆగస్టు 14**

శ్రీలంకలో శ్రీలంకతో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 3-0 తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లి సేన ఘనత సాధించింది. మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా శిఖర్ ధావన్ నిలిచాడు.

జీవించదగిన అత్యుత్తమ నగరం ఏది..?

జాతీయం

ఆగస్టు 13: కీలక బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బాధ్యతలు చేపట్టిన మూడు వారాల్లో ఆరు కీలక బిల్లులపై సంతకాలు చేశారు. ఆయన ఆమోదం లభించడంతో ఇకపై అవి చట్టాలుగా రూపుదాల్చనున్నాయి.

★ బ్రిటిష్ కాలంనాటి రెండు చట్టాల స్థానంలో రూపొందించిన ది అడ్మిరాలిటీ (పరిధి, మారిటైమ్ క్లెయిమ్‌ల చెల్లింపు) బిల్లు; బాలల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు (సవరణ) బిల్లు; జమ్మూ-కశ్మీర్‌కు వర్తించే గణాంకాల సేకరణ (సవరణ) బిల్లు; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) బిల్లు; నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (సవరణ) బిల్లు; ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ బిల్లులపై రామ్‌నాథ్ సంతకాలు చేశారు.

ఆగస్టు 14: భారతీయ భాషల్లో గూగుల్ వాయిస్ సెర్చ్

టెక్నాలజీ దిగ్గజ సంస్థ గూగుల్ తన వాయిస్ సెర్చ్ ఫీచర్‌కు కొత్తగా 8 భారతీయ భాషలను జోడించింది. ఇప్పటి వరకు హిందీ, ఇంగ్లిష్ భాషల్లోనే గూగుల్ వాయిస్ సెర్చ్ సౌలభ్యం అందుబాటులో ఉంది. ఇప్పుడు తెలుగు, బెంగాలీ, మలయాళం, తమిళం, గుజరాతీ, కన్నడ, మరాఠీ, ఉర్దూ భాషల్లోనూ దీన్ని అందించనున్నామని సంస్థ తెలిపింది.

★ గూగుల్ యాప్‌లో వాయిస్ సెట్టింగ్స్‌లో కావాల్సిన భాషను ఎంచుకోవాలని సూచించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 149 భాషలకు ఈ వెసులుబాటు ఉంది.

ఆగస్టు 15: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశవ్యాప్తంగా 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆధార్ నుంచి అంతరిక్షం దాకా అన్ని అంశాలను స్పృశించారు.

★ 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే 2022 నాటికి ప్రతి పేద వ్యక్తికి పక్కా ఇల్లు నిర్మించేలా పని చేయాలని పిలుపునిచ్చారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు, నల్లధనంపై కొరడా సహా తన ప్రభుత్వం చేపట్టిన అనేక సంస్కరణలు, పథకాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్య సాధన కోసం 'భారత్ చోడో' అని నినదించినట్లు ఇప్పుడు 'భారత్ జోడో' నినాదంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

★ సమష్టి సంకల్ప శక్తి ద్వారా 2022 నాటికి స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసే దిశగా నవభారతాన్ని ఆవిష్కరించాలని మోదీ పేర్కొన్నారు.

★ ప్రధాని హోదాలో మోదీ చేసిన నాలుగు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో ఇదే అత్యంత చిన్న ప్రసంగం (సుమారు 56 నిమిషాలు) కావడం విశేషం.

ఆగస్టు 16: రికార్డు స్థాయిలో ఆహారధాన్యాల ఉత్పత్తి

గత జూన్‌తో ముగిసిన 2016-17 పంట సంవత్సరంలో దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 27.56 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంచనా వేసిన దానికంటే 20.30 లక్షల టన్నులు అధిక దిగుబడి వచ్చినట్లు పేర్కొంది.

★ 2015-16 (జులై - జూన్)లో 25.17 కోట్ల టన్నుల దిగుబడి వచ్చింది. 2013-14 లో వచ్చిన 26.50 కోట్ల టన్నుల దిగుబడే ఇంతవరకు రికార్డు.

★ వరి దిగుబడులు 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు, గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, తృణధాన్యాలు 3.85 కోట్ల టన్నుల నుంచి 4.41 కోట్ల టన్నులకు, పప్పుధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగాయి.

★ కంది, మినపప్పుల దిగుబడులు చాలా బాగుండటం గమనార్హం. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది.



ఆగస్టు 17: అమెరికా నుంచి అపాచీ హెలికాప్టర్లు

సైన్యం కోసం అమెరికా నుంచి ఆరు అధునాతన అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన దిల్లీలో సమావేశమైన రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపింది. రూ. 4,168 కోట్ల విలువైన ఈ ప్రతిపాదన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. దీనికి తోడు అధునాతన గ్రిగోరివిచ్ శ్రేణి స్టెల్త్ యుద్ధనౌకలకు రూ. 490 కోట్లతో రెండు జోర్యా గ్యాస్ టర్బైన్ ఇంజిన్లు కొనుగోలు చేయడానికి కూడా డీఏసీ ఆమోదం తెలిపింది

అంతర్జాతీయం

ఆగస్టు 12: కెన్యా అధ్యక్షుడిగా మళ్లీ ఉహురు కెన్యట్టా



ఆఫ్రికా దేశమైన కెన్యా అధ్యక్షుడిగా ఉహురు కెన్యట్టా రెండోసారి ఎన్నికయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో 54.27 శాతం ఓట్లు దక్కించుకున్న కెన్యట్టా విజయం సాధించినట్లు కెన్యా ఎన్నికల సంఘం ప్రకటించింది.

★ ప్రతిపక్ష నేత రైలా ఓడింగా 44.74 శాతం ఓట్లు పొందారు. అయితే ఎన్నికలు సక్రమంగా జరగలేదని, రిగ్గింగ్, ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందని ఓడింగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ మద్దతుదారులు నిర్వహించిన ఆందోళనలు హింసాత్మకంగా మారి, 11 మంది మరణించారు.

ఆగస్టు 14: కలరా బారిన యెమన్

యెమన్‌లో కలరా విజృంభిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) వెల్లడించింది. 2017 ఏప్రిల్ నుంచి 5 లక్షలకుపైగా ప్రజలు దీని బారినపడగా 1975 మంది మృతి చెందినట్లు పేర్కొంది.

వార్తల్లో ప్రదేశాలు

ఆగస్టు 14:

హైదరాబాద్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు

ప్రపంచ పారిశ్రామికవేత్తల (వ్యవస్థాపకుల) వార్షిక శిఖరాగ్ర సదస్సును 2017 నవంబరు 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ హాజరుకానున్నారు. అగ్ర రాజ్యమైన అమెరికా ఈ సదస్సును నిర్వహిస్తుండటం విశేషం.


ఆగస్టు 16: అత్యుత్తమ నగరంగా మెల్‌బోర్న్

ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ రూపొందించిన గ్లోబల్ లివబిలిటీ నివేదిక ప్రకారం ప్రపంచంలో జీవించదగిన అత్యుత్తమ నగరంగా ఆస్ట్రేలియా రాజధాని మెల్‌బోర్న్ ప్రథమస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో వియన్నా (ఆస్ట్రియా), వాంకోవర్ (కెనడా) ఉన్నాయి.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

ఆగస్టు 17:

స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు



తెలుగు రాష్ట్రాల్లోని 35 ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలకు ఎంపికయ్యాయి. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల నుంచి 172 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికకగా వీటిలో 35 పాఠశాలలు తెలుగు రాష్ట్రాలకు చెందినవి కావడం విశేషం (ఏపీ నుంచి 21, తెలంగాణ నుంచి 14 ప్రభుత్వ పాఠశాలలు).

★ స్వచ్ఛ భారత్‌లో భాగంగా కేంద్రం ఈ పురస్కారాలను అందిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేందుకు ఉన్న సౌకర్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్రం వీటిని ప్రకటించింది.

★ తమిళనాడు నుంచి అత్యధికంగా 25 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికయ్యాయి. అత్యుత్తమ ఆరోగ్య-పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్న ఒక్కో పాఠశాలకు రూ. 50 వేల చొప్పున నగదు బహుమతి అందిస్తారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలంగాణ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఏడాది కొత్తగా 84,876 ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు కేసీఆర్ చెప్పారు.

★ 1936 లో నిజాం కాలంలో భూసర్వే జరిగిందని, ఆ తర్వాత మళ్లీ తమ ప్రభుత్వమే సమగ్ర భూ సర్వేను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. బడ్జెట్‌లో సింహభాగాన్ని సంక్షేమానికే వెచ్చిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పరిపూర్ణం చేసేందుకు నడుం బిగించినట్లు చెప్పారు.

★ 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21.7 శాతం ఆదాయ వృద్ధి రేటుతో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

ఆగస్టు 15: తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిరుపతిలోని తారకరామ మైదానంలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టుల కోసం రూ. 43 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పింఛనును రూ. 7 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ప్రకటించారు.

పురుషోత్త పట్నం ఎత్తిపోతల ప్రారంభం

✪ గోదావరి నదిని ఏలేరుతో అనుసంధానించే పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

ఆగస్టు 16: ఐయూఐహెచ్ శంకుస్థాపన

రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మక ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఐయూఐహెచ్), అమరావతి మెడిసిటీ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుపై ఐయూఐహెచ్ రూ. 1600 కోట్లు వెచ్చించనుంది.

సిద్ధిపేటకు ఐఎస్ఓ 9001-2015 ధ్రువపత్రం

✪ అభివృద్ధి, సంస్కరణలతో దూసుకెళ్తున్న సిద్ధిపేట పురపాలిక మరో ఘనత సాధించింది. ఐఎస్ఓ 9001-2015 ధ్రువపత్రానికి ఎంపికై, రాష్ట్రంలో ఈ ఘనత సాధించిన తొలి పురపాలికగా నిలిచింది.

ఆగస్టు 16: తెలంగాణ పదాలతో నిఘంటువు

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణ ప్రజల భాష, యాస చిరకాలం ఉండేలా లక్ష పదాలతో నిఘంటువు తయారీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అరుదైన పదాలన్నింటినీ సేకరించి అక్షరబద్ధం చేయాలనేది ప్రణాళిక. పదాల అన్వేషణకు అమరేశం రాజేశ్వర్ శర్మ, కట్టా శేఖర్ రెడ్డి, రవ్వా శ్రీహరి, ఘంటా చక్రపాణి, డాక్టర్ నలిమెల భాస్కర్‌లతో కమిటీ ఏర్పాటు చేశారు.

'ఓడీఎఫ్'గా హైదరాబాద్

✪ హైదరాబాద్ మహా నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా (ఓడీఎఫ్) ప్రకటిస్తూ జీహెచ్ఎంసీ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 11:

సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్ ప్రసూన్ జోషి



సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్‌గా కవి, పద్మశ్రీ ప్రసూన్ జోషి నియమితులయ్యారు. వచ్చే మూడేళ్ల కాలానికి ప్రసూన్ ఈ పదవిలో కొనసాగుతారు. పహ్లాజ్ నిహ్లాని స్థానంలో ప్రసూన్ నియమితులయ్యారు. సెన్సార్ బోర్డు సభ్యులుగా విద్యా బాలన్, గౌతమి, జీవిత తదితరులు నియమితులయ్యారు.

✪ నాటి తరం పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సౌహార్ద్ర రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి డబ్ల్యూహెచ్‌ఓ ఆయన్ను ఎంపిక చేసింది.

ఆగస్టు 14:

ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించి, డాక్టర్ 'దీదీ'గా ప్రఖ్యాతిగాంచిన భక్తియాదవ్ (91) ఇండోర్‌లో మరణించారు. మధ్యప్రదేశ్ తొలి మహిళా వైద్యురాలిగా గుర్తింపు పొందిన భక్తియాదవ్ గైనకాలజిస్టుగా అందించిన సేవలకు కేంద్రం పద్మశ్రీతో సత్కరించింది.

అవార్డులు

ఆగస్టు 14:

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

కేంద్ర ప్రభుత్వం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రాష్ట్రాల్లో ప్రతిభావంతమైన సేవలు అందించిన 990 మందికి అత్యున్నత పోలీసు పతకాలు ప్రకటించింది. వామపక్ష తీవ్రవాదులతో జరిగిన పోరులో ప్రాణాలర్పించిన చత్తీస్‌గఢ్ పోలీసు జవాను కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని ప్రకటించారు. కీర్తిచక్ర పురస్కారాన్ని అయిదుగురికి ప్రకటించారు. హవల్దార్ గిరిస్ గురుంగ్, మేజర్ డేవిడ్ మన్లుం, కమాండెంట్ ప్రమోద్ కుమార్ మరణానంతరం కీర్తిచక్రకు ఎంపికయ్యారు. మిగిలిన ఇద్దరిలో మేజర్ ప్రీతం సింగ్ కున్వార్, చేతన్ కుమార్ చీతా ఉన్నారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

హాయ్! బుజ్జీ!!

ఎదుటివారిని చూసి ప్రేమ పూర్వకంగా నవ్వగలిగితే అదే మనం వారికిచ్చే అందమైన బహుమతి

– మదర్ థెరెసా

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Produce = ఉత్పత్తిచేయు
- మధుకరం = తుమ్మెద


సరదా పదాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Summer	వే □ □	5. Pay	వే □ □
2. Flute	వే □ □	6. God	వే □ □
3. Speed	వే □ □	7. Function	వే □ □
4. Heat	వే □ □	8. Dawn	వే □ □

- డీ దయామతి, హన్మకొండ

దారేది?



చుట్టూ జంతువులు... మధ్యలో మనం!



హాయ్ నేస్తాలూ! బాగున్నారా? నేనీమధ్య ఓ జూ కాని జూకెళ్లొచ్చా. ఊపిరి బిగబట్టుకుని కాలం గడిపొచ్చా. తలుచుకుంటేనే ఈ పర్యటన ఎంతో వింతగా.. గమ్మత్తుగా.. అనిపిస్తోంది. ఆ భలే భలే విశేషాలన్నీ మీతో పంచుకోకుంటే ఎలా? అందుకే ఇలా వచ్చేశా.



చిన్నూ కబుర్లు

చుట్టూ పులులు తిరుగుతుంటే మధ్యలో కూర్చుని భోజనం చేశా. సింహం దగ్గరగా వస్తుంటే కాలు మీద కాలేసుకుని ఐస్‌క్రీంలు తింటూ ఆనందించేశా. జంతువులన్నీ భయంకరంగా అరుస్తుంటే రాత్రివేళ మెత్తని పక్కపై పడుకుని ఓ కునుకేసేశా. 'కోతల రాయుడు కోతలు కోస్తున్నాడు. అన్నీ అబద్ధాలే' అనుకుంటున్నారా? అదేం కాదు. ఇదంతా నిజంగా నిజమే.

* మామూలుగా మనం ఎప్పుడైనా జూకి వెళ్లామనుకోండి. జంతువులన్నీ బోనుల్లో ఉంటాయి. మనం బయట స్వేచ్ఛగా తిరుగుతూ వాటిని చూస్తుంటాం. అంతేకదూ!

* మరి నేనెళ్లిన చోటు మాత్రం దీనికి పూర్తిగా భిన్నం. యూకేలోని కెంట్ దగ్గరుందిది.

* ఓ అద్దాల ఇంట్లో తలుపులేసుకుని నేనుంటే ఆ బయట అంతా పులులు, బోలెడు అడవి జంతువులూ తిరుగుతున్నాయి. లోపల నుంచి దగ్గరగా వాటిని చూస్తూ నేను ఆనందించేసానన్నమాట. ఒక్కసారైతే నేనున్న అద్దం దగ్గరకి పెద్ద పులి వచ్చేసింది. అప్పుడు చాలా భయమేసి పక్క గదిలో ఉన్న అమ్మ దగ్గరికి పరిగెట్టేశా.

* అసలు ఈ చోటు ఏంటంటే..? ఇదో సఫారీ. మొత్తం 600 ఎకరాల్లో చిక్కగా చెట్లుంటాయి. వాటిలో రకరకాల జంతువులు స్వేచ్ఛగా తిరుగుతుంటాయి.

* మామూలుగా సఫారీల్లో వీటిని చూసేందుకు మనల్ని జీపుల్లాంటివాటిపై ఎక్కించుకుని తిప్పి తీసుకొస్తారంతే. ఇక్కడ అదొక్కటే కాకుండా అద్దాలతో ఉన్న ఓ చక్కని ఇల్లుంది. దాంట్లో రెండు పడకగదులు, వంటిల్లు, హాలూ ఉన్నాయి. ఎవరైనా అద్దెకు తీసుకుని కొన్ని రోజులక్కడ బస చేయొచ్చు. నాలా వింత అనుభవాల్ని ఆస్వాదించొచ్చు. కావాలంటే మీరూ ఓసారి వెళ్లిరండి మరి. బైబై.

నవ్వుల జల్లులు!



టీచర్: రాముూ! ఎన్ని సార్లు పిలుస్తున్నా పలకవేంటి?

రాము: మీరే కదా టీచర్ అనవసరమైన విషయాలు పట్టించుకోవద్దన్నారు!



టీచర్: 30 + 30 ఎంత అవుతుంది?

రఘు: ఆరు టీచర్...

టీచర్: కాస్త బుర్ర పెట్టి చెప్పు!

రఘు: నా జవాబు సరైనదే టీచర్. 0కి విలువ లేదని మీరే కదా చెప్పారు!

- బరాటం రామారావు, నిజామాబాద్

చిలిపి ప్రశ్న



నీళ్లు ఎందుకు తాగుతాం?

- జీ రమేష్, పెనుబర్తి

ఏది భిన్నం?



పరివర్తన

కథ

'నాన్నా! రేపు మా తరగతిలోని పిల్లలంతా పరీక్ష ఫీజు చెల్లించాలని హెడ్మాస్టారు చెప్పారు.' ఇంట్లోకి అడుగు పెడుతూనే అన్నాడు రఘు.

అప్పుడే కూలి పని ముగించుకుని ఇంటికి వచ్చిన కేశవులు కొడుకు మాటలు విని 'అలాగా! ఫీజు ఎంతేమిటి?' అని అడిగాడు.

రెండు వందలని మెల్లగా చెప్పాడు రఘు.

'అవునా! రెండు వందలా? ఈ సారి బాగా పెంచేశారే! సర్లే. రేపు బడికి వెళ్లేప్పుడు ఇస్తాలే' అంటూ పెరట్లోకి నడిచాడు కేశవులు.

మరుసటి రోజు ఉదయం రఘు బడికి వెళ్లేందుకు తయారవుతుండగా కేశవులు అతని వద్దకి వచ్చి 'ఇదిగోరా రెండు వందలు. జాగ్రత్త మరి. వెళ్లగానే టీచరుకి ఇవ్వు'. అంటూ జేబులో డబ్బులు పెట్టాడు. 'సరే నాన్నా!' అంటూ బయటకు నడిచాడు రఘు. రఘు కాస్తంత దూరం నడవగానే అతని స్నేహితుడు అమర్ ఎదురయ్యాడు.


'ఏరా మీ నాన్న ఫీజు డబ్బులిచ్చారా?' ఆత్రుతగా అడిగాడు అమర్.

'ఇచ్చార్రా. మరి మీ నాన్నా?' అమర్ కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగాడు రఘు.

'నేను ఫీజు రెండు వందల యాభై రూపాయలని చెబితే మారు మాట్లాడకుండా ఇచ్చేశార్రా మానాన్న' గొప్పగా చెప్పాడు అమర్.

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే వాళ్లు చెల్లించవలసిన ఫీజు వంద రూపాయలే. తమ తల్లిదండ్రుల నుంచి ఎక్కువ డబ్బు తీసుకుని, వాటితో సినిమాకి వెళ్లాలని పథకం వేసుకున్నారు రఘు, అమర్. ఇద్దరిదీ ఒకే తరగతి. ఒకే బెంచీలో కూర్చుంటారు. కలసి తిరుగుతుంటారు. తల్లిదండ్రుల్ని నమ్మించి భలేగా డబ్బులు తీసుకున్నామని ఇద్దరూ మురిసిపోయారు. చెరో వంద వారి తరగతి ఉపాధ్యాయుడికి ఫీజు చెల్లించారు.

మరునాడు ఆదివారం కావడంతో ఇద్దరూ ఆడుకోవడానికి వెళుతున్నామని చెప్పి టౌనుకు బయలుదేరారు. సినిమా చూసి, ఆ తర్వాత మిఠాయి దుకాణానికి వెళ్లి తమకు ఇష్టమైన తినుబండారాలెన్నో కొనుక్కుని తిన్నారు. ఆనందంగా గడిపారు. చీకటి పడే వేళకు ఇంటికి చేరుకున్నారు. రఘు ఆట నుంచి ఇంటికి వస్తున్నట్లుగా నమ్మించేందుకు ఒక క్రికెట్ బ్యాటు చేతిలో పట్టుకుని



మెల్లగా ఇంట్లోకి అడుగు పెట్టాడు. అదే సమయంలో పక్క గదిలో తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్న మాటలు విని ఆగిపోయాడు. కిటికీలోంచి లోపలికి చూశాడు. మంచం మీద కేశవులు జ్వరంతో వణికిపోతూ ఉన్నాడు. అతని భార్య సపర్యలు చేస్తూ 'వచ్చిన కూలి డబ్బులన్నీ పిల్లాడి ఫీజు కోసం ఇచ్చేశావు. మందులు తెద్దామంటే ఇంట్లో రూపాయి కూడా లేదు' అంది. అందుకు కేశవులు 'సమయానికి ఫీజు కట్టకపోతే రఘును పరీక్షలకు అనుమతించరు. నాకు మామూలు జ్వరమేగా వచ్చింది. రేపటికి తగ్గిపోతుందిలే' అన్నాడు మూలుగుతూ.

'అలా అంటే ఎలా? నేను పక్కింటి వాళ్ల దగ్గరకెళ్లి ఓ యాభై రూపాయలు అడిగి మందులు కొని తెస్తాను' అంటూ లేవబోయిన ప్రమీల చేయి పట్టుకుని ఆపి 'నా మాట విను రేపు చూద్దాంలే. ఇప్పుడు అప్పు చేయడం ఎందుకు?' అన్నాడు కేశవులు.

అదంతా చూస్తున్న రఘుకు బాధగా అనిపించింది. తన విలాసాల కోసం ఖర్చు చేసిన ఆ వంద రూపాయలు ఎంత విలువైనవో తెలిసి వచ్చింది. అదీగాక రోజు వారీ కూలికి వెళ్లి డబ్బు సంపాదించే తన తండ్రి శ్రమ విలువను అర్థం చేసుకోలేకపోయానని బాధపడ్డాడు. తన ఫీజు కోసం ఉన్న డబ్బులన్నీ ఇచ్చిన తండ్రి మంచితనాన్ని తలుచుకోగానే దుఃఖం తన్నుకు వచ్చింది. గదిలోకి పరుగున వెళ్లి తండ్రిని అమాంతం కౌగిలించుకున్నాడు. వెక్కివెక్కి ఏడుస్తూ జరిగిన సంగతంతా చెప్పాడు. తన తప్పును క్షమించమని విలపించాడు. వాస్తవాన్ని చెప్పినందుకు రఘును తల్లిదండ్రులు కోపగించుకోలేదు. పైగా 'చూడు రఘూ! నువ్వే మా సర్వస్వం. నీ కోసం, నీ చదువు కోసం ఏమైనా చేస్తాం. నువ్వు మాలా కూలి బతుకు బతక కూడదన్నదే మా కోరిక. జరిగింది మరిచిపో. చేసిన తప్పు తెలుసుకున్నావు కదా. అదే చాలు. ఇక మీదట నీకేం కావాలన్నా సంకోచం లేకుండా మమ్మల్ని అడుగు. మేం తెచ్చిపెడతాం. మళ్లీ ఇలాంటి పొరపాటు చేయకు' అంటూ అక్కున చేర్చుకున్నారు. ఆ ఘటన రఘులో గొప్ప మార్పు తెచ్చింది. ఎప్పుడూ మంచి ప్రవర్తనతో మెలుగుతూ, తన మిత్రుడిలోనూ అలాంటి పరివర్తన తీసుకొచ్చాడు.

- పెండెం జగదీశ్వర్

జవాబులు: **ఏది భిన్నం:** a **చిలిపిప్రశ్న:** తినలేం కాబట్టి! **సరదా పదాలు:** 1. వేసవి 2. వేణువు 3. వేగము 4. వేడిమి 5. వేతనం 6. వేలుపు 7. వేడుక 8. వేకువ

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

గజ్వేల్‌గ్రామీణ: చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విక్రంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు రిజరేషన్లకు కల్పించాలని ఉద్యమాలు చేస్తే రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అసెంబ్లీ తీర్మాణాలు చేసిన ఇప్పటి వరకు వాటిని పార్లమెంటుకు పంపకపోవడం శోచనీయమన్నారు. బీసీ బిల్లును అమలు చేయడంతో రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీసీలను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలను భూస్థాపితం చేసేందుకు బీసీలంతా ఐక్యమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బోధన రుసుం, ఉపకార వేతనాలను వెంటనే విద్యార్థులకు అందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రజనీకాంత్, రమేశ్, సురేశ్, నగేష్‌గౌడ్, సాయి, సంజయ్, భాను, నరేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సెప్టెంబరు 1న ధర్నా

మెదక్ అర్బన్: పింఛన్ అనే భిక్ష కాదని, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కు అని, వచ్చే నెల 1న నల్ల బ్యాడ్జీలతో జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు టీపీటీఎఫ్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా బాధ్యులు సంగయ్య, శ్రీనివాస్‌రావ్, పద్మారావు, రాంకిషన్, యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. పింఛన్ అనేది సామాజిక భద్రతకు చెందిన అంశమని, దీన్ని సాధించే వరకు పోరాటం సాగిస్తామన్నారు. సీపీఎస్ రద్దు చేయాల్సిందే అని స్పష్టంచేశారు. సెప్టెంబరు 1న సామూహికంగా సెలవు పెట్టడంతో పాటు ధర్నా విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ఉమామహేశ్వర్, ప్రవీణ్, కిషన్, గోపాల్ తదితరులున్నారు.



గోడపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కోసం పోలాల అమావాస్యరోజు ఏం చేయాలి? ఇంట్లో పూజించే విగ్రహాల ఎత్తు ఎంత ఉండాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆమె (శ్రీకాంత్, ఊహ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'పుదీనా వాంగీబాత్', మీచేతివంట 'మునగాకు జీడిపప్పువేపుడు', 'పాలకూరపచ్చడి', జస్ట్ ఎమినిట్ 'ఉప్మాబోండా' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో..., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ. 9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: బందీ (కృష్ణంరాజు విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: గృహప్రవేశం (ఎల్.వి.ప్రసాద్, భానుమతి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: సందడే సందడి (జగపతిబాబు, శ్రీకాంత్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఇందు (ప్రభుదేవా, రోజా), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దక్కయ్య (హరనాథ్, కృష్ణకుమారి), 10-00: సెకండ్‌షో: అసెంబ్లీ గూండా (దేవరాజ్, అరుంధతినాగ్).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ సాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ & చీజ్ స్టఫ్డ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ పులిహోర, ఉ.9:30: వావ్ ఏమి రుచి – అఖిడీ టుకో అప్యక్ & బోహేమనియన్ డ్రెస్సింగ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – జీలు & చిలకడదుంప గులాబ్ జామ్, ఉ.11.00: గోరు ముద్దలు – ఆఫ్రికాట్ చికెన్ బ్రౌన్ రైస్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – ఫ్రూటీ ఓట్స్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసరట్టు ఉప్మా & అల్లం పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - సార్సో బాత్ ఇర్షాన్ మచ్ (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఓట్స్ మసాల పూరీ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఫ్రీ ఆనియన్ ఎగ్ ఫ్రైడ్ రైస్, మ.12.45, సా.6.15: సూప్స్ & స్టార్టర్స్ - డ్రమ్ స్టిక్ లీఫ్ & హార్స్ గ్రామ్ సూప్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి – గ్రిల్డ్ ప్రాన్స్ విత్ యుజు సాస్ (జపాన్ క్యూసైన్), మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఆ కాకరకాయ పుల్ల బెల్లం పెట్టిన కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ఛాక్లెట్ కప్ కేక్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – బీన్స్ ఉసిలి, మ.2.30, సా.6.00: చోటా షెఫ్ – సాబూదాన చుడ్వా, మ.2.45, రా.10.45: జిల్ – నట్టీ క్యారెట్ స్మూతీ & సిట్రస్ మింట్ ఫిజ్, మ.3.00: ఛాయ్ బిస్కెట్ – కాల్ జోన్స్ & ఛాక్లెట్ ఆల్మాండ్ కాఫీ, మ.3.15: సూప్స్ & స్టార్టర్స్ - ఎగ్ డ్రాప్ సూప్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం, పామిడి, అనంతపురం జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, కందూరు మహబూబ్‌నగర్ జిల్లా, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 21-08-2017

SVBC (TTD): ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, మధ్యాహ్నం: 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచభూత లింగాలు, 03-30 విష్ణుపురాణం, సాయంత్రం: 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: ఉదయం: 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, సాయంత్రం: 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, రాత్రి: 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 07-30 ఓంకారం, 08-00 సినిమా: కృష్ణ, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, మధ్యాహ్నం: 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, సాయంత్రం: 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., రాత్రి: 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: రాక్షసుడు.

మా: ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: బన్ని, మధ్యాహ్నం: 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, సాయంత్రం: 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, రాత్రి: 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: రాజాబాబు, మధ్యాహ్నం: 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: రైడ్, సాయంత్రం: 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, రాత్రి: 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: కితకితలు.

HBO: ఉదయం: 06-00 ఆల్మోస్ట్ హీరోస్, 07-21 10,000 బీసీ, 09-20 ద గాడ్‌ఫాదర్, మధ్యాహ్నం: 12-29 ద హ్యాంగోవర్ పార్ట్-2, 2-15 ట్యాక్సీ 4, సాయంత్రం: 04-15 ద డార్క్ నైట్ రైజెస్, రాత్రి: 07-16 ఫైనల్ డెస్టినేషన్ 5, 9-00 టీనేజ్ మ్యూటెంట్ నింజ టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-03 పారానార్మల్ ఆక్టివిటి 4.

పుదీనా సాగు వివరాలు

పుదీనా సాగు గురించి కంపసాగర్ కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త హారిక సూచించారు. పుదీనా ఔషధ మొక్క. దీని ఆకులను ఎక్కువగా వంటలలో సువాసన కోసం సుగంధ ద్రవ్యం గాను వివిధ రకాల పచ్చళ్ల తయారి లోను, సలాడ్‌ల లోను వాడతారు. ఈ మొక్క 40 సె.మీ. ఎత్తు వరకు పెరుగుతుంది. ఆకులు గుండ్రంగా ఆకుల పైభాగం మందంగా ముదురాకుపచ్చ రంగులో ఉంటాయి. ఇందులో మెంథాల్ అనే సుగంధ నూనే చాలా తక్కువ పరిమాణంలో ఉంటుంది. కానీ కార్బోన్ అనే సుగంధ పదార్థం ఎక్కువగా ఉండి సువాసనను, ప్రత్యేకమైన రుచిని కలిగిస్తుంది. పుదీనా ఆకుల కాండం నుండి తీసే నూనెను మెంథాల్ అంటారు. మెంథాల్‌ను ఎక్కువగా ఔషధాల తయారిలో, షేవింగ్, టూత్‌పేస్ట్ తయారిలోను వాడుతుంటారు. మెంథాల్ నూనె శాతం ఆకుల్లో 0.3.నుండి 0.8 వరకు, కాండంలో 0.1 శాతం వరకు ఉంటుంది. అయితే ఈ మెంథాల్ నూనె కోసం సాగు చేసే పుదీనా జాతులు ప్రధానంగా నాలుగు రకాలుంటాయి.

★ జపనీస్ మెంట్, పిప్పర్ మెంట్, స్పేయర్ మెంట్, బెర్గా మెంట్. వీటిలో గుర్తింపు పొందిన శివాలిక్, హిమాలయ, కోసి, సిక్టమ్ రకాలు మాత్రమే నూనె కోసం సాగు చేస్తారు.



వాతావరణం: ఆకుకూరగా సాగుకు సమశీతోష్ణ, ఉష్ణ ప్రాంతాలు అనువైనవి. ఉష్ణోగ్రత 20-25 డిగ్రీలు ఉంటే ఆకు పెరుగుదల ఉంటుంది. నూనె కోసం అయితే ఎత్తైన చల్లని ప్రాంతాలు సాగుకు అనుకూలం.

నేలలు: సారవంతమైన అధిక సేంద్రియ పదార్థాలు గల తేలికపాటి ఇసుక నేలలు, మురుగునీరు పోయే వసతి గల తేలికపాటి ఒండ్రు నేలలు అనుకూలం నీరు నిలిచే నల్లరేగడి నేలలు పనికిరావు.

విత్తనం: పుదీనాను కాండం ముక్కలు నాటుకోవడం ద్వారా సాగు చేయవచ్చు. 2-3 కణుపులు కలిగిన ముక్కలు ఎన్నుకోవాలి. ఎకరాకు 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం అవుతాయి.

విత్తనశుద్ధి: కాండం ముక్కలను లీటర్ నీటికి కార్బండిజమ్ 1 గ్రా. లేదా కాప్టాన్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. కలిపిన ద్రావణంలో పది నిమిషాలు ముంచి నాటుకోవడం వల్ల వేరుకుళ్లను అరికట్టవచ్చు.

నాటే విధానం: వరుసల మధ్య 30 లేదా 45 సె.మీ. వరుసల్లో మొక్కల మధ్య 10 సెం.మీ. ఎడంతో 1-2 సెం.మీ. లోతులో ఒక కణుపు తప్పనిసరిగా భూమిలో ఉండేలా నాటాలి.

నాటే సమయం: ఆకుకూర కోసం సంవత్సరం పొడవునా నాటుకోవచ్చు. నూనె కోసం సాగు చేస్తే నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 లోపు నాటుకోవాలి. లేదా నూనె దిగుబడి తగ్గుతుంది.

ఎరువులు: ఆఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 85 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేయాలి. నత్రజని 3 దఫాలుగా అనగా ఆఖరి దుక్కిలో సగం, మిగతా సగం 40 రోజులకు, 80-90 రోజులకు వేసుకోవాలి.

–న్యూస్‌టుడే, త్రిపురారం.

పంటమార్పిడి-అంతరపంటలు

ఒకే పంటను ఒకే పొలంలో వరుసగా పండించడం వల్ల చీడపీడల ఉధృతికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయని, తద్వారా దిగుబడులపై ప్రభావం పడుతుందని కనుక పంటల మార్పిడి పాటించాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్యాం సూచించారు. పురుగు జీవిత చక్రం ముగించుకొని హాని కల్గించే స్థితికి చేరుకుంటుంది. ఒక పంటపై ఆశించే పురుగులు మరో పంటను ఆశించడం తక్కువ. పంట మార్పిడి చేస్తే పురుగు జీవితచక్రం ఛేదింపపడుతుంది. అవి వృద్ధి చెందడానికి ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతాయి.



కందిలో అంతరపంటగా పెసర

సాధారణంగా పాటించే పంటల సరళి అంతరపంటలు: పప్పుధాన్యపు పంట ఆహారపంట-పప్పుధాన్యపు పైరు, చిరుధాన్యాలు ఆహారపంట-చిక్కుడు జాతి పచ్చిరొట్ట పైరు, వరి-పప్పుధాన్యపు పంట/వేరుశనగ/మొక్కజొన్న, పత్తి-జొన్న/మొక్కజొన్న, పొగాకు-మిరప/కూరగాయలు, చెరకు వరి/వేరుశనగ/కంది/ఆముదం/సజ్జ/జొన్న/

పంట మార్పిడి క్రమం: ఆహార వాణిజ్యపంటలు ఒకసారి, పప్పుజాతి పంటలు మరోసారి మార్పిడి చేయాలి. అవసరమైతే గడ్డిజాతి పైర్లు వేసుకోవాలి. భూసారాన్ని పెంచడానికి పచ్చిరొట్ట పైర్లు వేయాలి. పప్పుజాతి పంటల వేర్ల బుడిపెల్లో రైజోబియం సూక్ష్మజీవులు గాలి లోని నత్రజనిని స్థిరీకరించి మొక్కలకు అందిస్తాయి.

–న్యూస్‌టుడే, ఖానాపురం.

డీసీఈబీ విభజన

● మూడు జిల్లాలకు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ● ఈ ఏడాది నుంచి కొత్త జిల్లాల వారీగా పరీక్షలు

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

విద్యాశాఖలో కీలక విభాగమైన జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు (డీసీఈబీ) విభజన పూర్తయింది. ఆగస్టు 1 నుంచి కొత్త జిల్లాల వారీగా విభజన చేసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు సంగారెడ్డిలోని జిల్లా డీసీఈబీ అధికారులు ఇందుకు సంబంధించిన కసరత్తును పూర్తి చేశారు. మెదక్, సిద్దిపేట జిల్లాలకు సంబంధించిన ఫైళ్లు, అకౌంట్స్, తదితర ప్రక్రియను పూర్తి చేశారు. మెదక్ డీసీఈబీ కార్యదర్శిగా అక్కడి జడ్పీ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభను ఇటీవలే నియమించారు. సిద్దిపేట జిల్లా కార్యదర్శిని కూడా రెండు రోజుల్లో నియమించనున్నారు. సంగారెడ్డికి ఉమ్మడి జిల్లా డీసీఈబీ కార్యదర్శిగా ఉన్న వీరారెడ్డినే కొనసాగించనున్నారు. గతేడాది అక్టోబరులోనే కొత్త జిల్లాలు ఏర్పడినా.. పరీక్షలకు ఇబ్బంది కాకూడదన్న ఉద్దేశంతోనే డీసీఈబీని విభజన చేయలేదు.


సంగారెడ్డి జిల్లా విద్యాధికారి కార్యాలయం

కొత్త జిల్లాల ఆధారంగానే..

ఈ ఏడాది పాఠశాలలు పునః ప్రారంభమై రెండు నెలలు పూర్తయింది. మరో రెండు నెలల్లో సంగ్రహణాత్మక (ఎస్‌ఎ)-1 పరీక్షలు 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణతో పాటు, ప్రశ్నపత్రాలు తయారు చేయించే బాధ్యత డీసీఈబీపై ఉంటుంది. ఇప్పటి నుంచి నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందాన్ని ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. వీరితో పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు తయారు చేస్తారు. ఇప్పుడు జిల్లాల వారీగా విభజన జరగడంతో కొత్త జిల్లాల వారిగానే ఎస్‌ఏ-1 పరీక్షల పశ్నపత్రాలు తయారు చేసుకుంటారు.

మార్గదర్శకాలు ఇలా..

కొత్త జిల్లాల వారీగా ఏర్పడనున్న డీసీఈబీ ఏర్పాటుకు విద్యాశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. డీసీఈబీకి ఛైర్మన్‌గా జిల్లా విద్యాధికారి, ఉపాధ్యక్షుడిగా ఉప విద్యాధికారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కార్యదర్శిగా, మరో 11 మంది ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సభ్యులుగా, జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు.

విధులు ఇలా..

- 1 నుంచి 9వ తరగతి వరకు ఎస్‌ఏ-1, ఎస్‌ఏ-2 పరీక్షల నిర్వహణ, ప్రశ్న పత్రాల తయారీ. పదో తరగతికి ప్రత్యేకంగా ప్రశ్న పత్రాలు తయారీ.
- అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి పరీక్ష రుసుం వసూలు చేస్తారు.
- పరీక్షలకు సంబంధించి పూర్తి పర్యవేక్షణ చేయాలి.

విభజన పూర్తయింది

– వీరారెడ్డి, డీసీఈబీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి

మూడు జిల్లాల వారీగా డీసీఈబీ విభజన పూర్తయింది. మెదక్ జిల్లాకు కార్యదర్శిని నియమించారు. సిద్దిపేట జిల్లాకు కూడా రెండు రోజుల్లో నియామకం జరుగుతుంది. సంగారెడ్డి జిల్లాకు సంబంధించి సభ్యులను మార్పు చేయాల్సి ఉంది. అకౌంట్, ఫైల్స్, తదితర వాటిని పూర్తి చేశాం.



ఎవర్‌గ్రీన్ క్లబ్ మిత్రబృందం

ఆత్మీయ సమ్మేళనం..

తరలివచ్చిన మిత్రబృందం

న్యూస్‌టుడే, సిద్దిపేట: సిద్దిపేటలోని ఎవర్ గ్రీన్ క్లబ్...! 1979లో పురుడు పోసుకున్న ఈ క్లబ్ నాడు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంతానికి వన్నెతెచ్చింది. కాలచక్రం గిర్రున తిరిగింది. నాడు యువకులుగా ఉన్న వారంతా నేడు వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. కొంత మంది వృద్ధులు అయ్యారు. మరికొందరు ఆ దశకు చేరుతున్నారు. రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన వారూ ఉన్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ నాటి సభ్యులంతా కలిస్తే బాగుంటుంది.. స్మృతులను నెమరు వేసుకుంటే ఆనందంగా ఉంటుందనే తలంపుతో క్లబ్ ప్రతినిధి, ప్రస్తుత ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ భావించారు. మిత్రుడు సికిందర్ ద్వారా నాటి క్లబ్ ప్రతినిధులందరికీ సమాచారం ఇచ్చి సిద్దిపేట శివారులోని భైరి అంజయ్య గార్డెన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ, వాణిజ్య రంగాల్లో ఉన్నత స్థాయికి చేరిన వారెందరో హాజరయ్యారు. నాటి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ...తన రాజకీయ జీవితానికి ఈ క్లబ్ పునాది అన్నారు. గత చరిత్ర మననం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ మిత్రబృందం అండదండల వల్ల ఈ స్థితికి ఎదిగామన్నారు. ఎక్కడికి వెళ్లినా తన జీవితంలో క్లబ్ పాత్రను వివరిస్తానన్నారు. పండ్లు, కూరగాయలు అమ్మి ఈ స్థాయికి చేరానన్నారు. జీవితంలో అన్నీ సాధించానని, తన ఎదుగుదలకు సహకరించిన మిత్రులకు ఏ కష్టం వచ్చినా హనుమంతుడిలా వాలిపోతానన్నారు. ఎవరికైనా అనారోగ్య సమస్య తలెత్తితే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటామన్నారు. తెలంగాణ చలన చిత్ర బోర్డు ఛైర్మన్ ప్రతాని రామకృష్ణా గౌడ్, బల్దియా మాజీ ఛైర్మన్ వెనిశెట్టి రాజమౌళి, ప్రముఖ వైద్యుడు రాంచందర్‌రావు, విశ్రాంత ఏసీపీ అనిల్, జడ్చర్ల ఏఎంసీ మాజీ ఛైర్మన్ రమేశ్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి గంప మహేందర్‌రావు, తెరాస నేత సికిందర్, వివిధ రంగాలకు చెందిన మార్క రాందాస్ గౌడ్, వెన్నెల రాజమౌళి, రాములు, చాంద్, దామోదర్, ప్రకాశ్ తదితరులు జ్ఞాపకాల దొంతరలు కదిలించారు. క్లబ్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, మిత్రులతో గడిపిన ఆనంద క్షణాలను నెమరేసుకున్నారు. ఈ దశలో మళ్లీ క్లబ్‌కు పునరుజ్జీవం పోసి సేవా కార్యక్రమాలు చేపట్టాలని అభిలషించారు. ఈ సందర్భంగా మార్క రాందాస్ గౌడ్ బృందం ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌ను సన్మానించింది. పిదప ఫారూఖ్ హుస్సేన్ క్లబ్ సభ్యులను సన్మానించారు. దౌలత్‌రావు హాస్యంతో కార్యక్రమాన్ని రక్తికట్టించారు.

ఘనంగా స్వయం భూరాజేశ్వర స్వామి వార్షికోత్సవం


ఆలయ ఆవరణలో మహిళల కోలాటం


దేవాలయంలో ప్రత్యేక పూజలు

హుస్నాబాద్, గ్రామీణం: మండలంలోని పొట్లపల్లి స్వయం భూరాజేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి భూమిలోంచి వెలుగులోకి వచ్చి 21 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజారులు స్వామి వారికి ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. మహిళలు కోలాట ప్రదర్శనతో అలరించారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.


శ్రీక్షేత్రంలో శతరుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

నాచగిరిలో భక్తుల సందడి

వర్గల్: ప్రముఖ పుణ్యక్షేత్రం నాచగిరి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి భక్తులు ఆదివారం పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంతో పాటు శ్రీక్షేత్రంలో పలు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. వ్రతమండపంలో భక్తులు సత్యనారాయణ వ్రతాలు చేయించారు. శ్రీక్షేత్రంలో పీఠాధిపతి మధుసూదనాంద సరస్వతి స్వామి చాత్రుమాస దీక్ష కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా అర్చకులు క్షేత్రంలో వేదమంత్రాలతో శతరుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పాదుకపూజ వైభవంగా జరిగింది.

ఫలాంబరి దేవీగా వనదుర్గ



పాపన్నపేట: ఏడుపాయల వనదుర్గామాత ఆదివారం ఫలాంబరి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ ఆలయంలో వర్షం కారణంగా భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మంజీరా నదీపాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేపట్టారు. పలువురు తలనీలాలు, బోనాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సల్లంగ సూడు దుర్గమ్మ తల్లి అంటూ అమ్మవారిని వేడుకుంటూ దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.